RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 192 పేజీలు - 08 సోమవారం 08 జూన్ 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

# రాష్ట్రాభివృద్ధికి కిషన్‌రెడ్డే అడ్డు

- బీజేపీలో ఉండి ఇంకోపార్టీ సహకారం తీసుకుంటున్నాడు
- గతంలో ఇలాచేస్తేనే ఆయన్ని ప్రజలు ఓడించారు
- రాష్ట్రంపట్ల బాధ్యత లేనట్టే వ్యవహరిస్తున్నారు
- ఈనెల 15 తర్వాత ఆయన సంగతి చెప్తా: ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి
- 'ఎంఎంసీ' పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం శంకుస్థాపనలు



**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 07:** రాష్ట్రాభివృద్ధికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మోకాలడ్డుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. అహ్మదాబాద్‌లో సబర్మతీ రివర్ ఫ్రంట్, ఢిల్లీలో యమునా రివర్ ఫ్రంట్, యూపీలో గంగానది రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేసుకుంటున్నారనీ, తెలంగాణలో మూసీ నదిని ప్రక్ష?ళన చేస్తామంటే కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అడ్డుపడుతున్నారని తెలిపారు. హైదరాబాద్ మురికి నల్లగొండ ప్రజలకు కాలుష్యమై కాటేస్తున్నదనీ, ఒక వైపు ఫ్లోరైడ్ సమస్య, రెండో వైపు మూసీ కాలుష్యం, మరోవైపు చచ్చిన శవాల కళేబరాలు నల్లగొండ జిల్లాకు కొట్టుకొస్తుంటే ఆ ప్రాంత ప్రజలు

మిగతా2లో...

# నేడు ఇండియా జన్‌బంధన్ భేటీ

- హాజరుకానున్న 23 పార్టీలు
- డీఎంకె, ఆప్ విముఖత




**తొలి అక్షరం/న్యూఢిల్లీ, జూన్ 07:** బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉమ్మడి వ్యూహాన్ని చర్చించి, ప్రతిపక్ష ఐక్యతను బలోపేతం చేసేందుకు నేడు(సోమవారం) దేశ రాజధాని ఢిల్లీలో ప్రతిపక్షాలు భేటీ కానున్నాయి. సోమవారం కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో జరిగే 'ఇండియా జన్ బంధన్' సమావేశంలో 23 రాజకీయ పార్టీలు పాల్గొననున్నాయి. ఈ సమావేశానికి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ, టీఎంసీ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, పార్టీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ, శివసేన (ఠాక్రే) అధినేత ఉద్ధవ్ ఠాక్రే, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ తదితరులు హాజరయ్యే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ సమావేశం 2029 సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఇండియా బ్లాక్ భవిష్యత్ కార్యాచరణపై చర్చించనుంది. జాతీయ సమస్యలపై మోడీ ప్రభుత్వాన్ని నిలదీయడానికి ఒక ఉమ్మడి వ్యూహాన్ని రూపొందించనుంది. ప్రతిపక్ష కూటమి తన వైవిధ్యంతోనే ఐక్యంగా నిలుస్తుందని కాంగ్రెస్ పేర్కొంది. అయితే ఈ సమావేశంలో డీఎంకే, ఆప్ పార్టీలు మాత్రం పాల్గొనేందుకు విముఖత వ్యక్తం మిగతా2లో...

## 15న మోగనున్న బడిగంట

- విద్యాశాఖ ఉత్తర్వులు



2లో

## రేవంత్ రెడ్డికి హిట్లరే స్ఫూర్తి : కేటీఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 07:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డికి హిట్లరే స్ఫూర్తి అని, ఆయన నియంతలను పూజిస్తారని ఆరోపించారు. నిన్న బెంగళూరులో మిగతా2లో...

## దార్శనిక దేవాలయాలుగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు

- లక్ష్మీపురం స్కూల్ పనుల్లో వేగం పెంచండి
- విద్యపై పెట్టే ప్రతి రూపాయి.. భవిష్యత్ తరాల కోసం పెట్టుబడి
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



2లో

## రానున్న జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌దే గెలుపు: టీపీసీసీ చీఫ్

**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 07:** రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. జలమండలి యూనియన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అనుబంధ సంస్థ ఐఎన్‌టీయూసీ జెండా ఎగరడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. 800 ఓట్ల భారీ మెజారిటీతో అధ్యక్షుడిగా గెలిచిన రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర రాజు లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయం రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కార్మికులకు ఉన్న నమ్మకానికి నిదర్శనం అని వ్యాఖ్యానించారు. ఇక రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీదే గెలుపు అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



# తెలంగాణ హక్కులు ఏపీకి తాకట్టు

- చంద్రబాబు ఆనందం కోసం నీటి వాటాల్లో రేవంత్ రాజీ
- గోదావరి-కావేరి అనుసంధానంతో రాష్ట్రానికి తీవ్ర నష్టం : మాజీ మంత్రి హరీశ్‌రావు



**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 07:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి మెప్పు కోసం తెలంగాణ నీటి వాటాలను సీఎం రేవంత్‌రెడ్డి తాకట్టు పెడుతున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గోదావరి, కృష్ణా జలాల వాటాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని తప్పు పట్టారు. పాలమూరు-రంగారెడ్డికి 90 టీఎంసీలు, డిండి ప్రాజెక్ట్‌కు 20 టీఎంసీల నీటికి ఏపీ ఎన్‌వోసీ ఇస్తే పోలవరం ప్రాజెక్ట్‌కు అనుకూలమని చెప్పడం పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. దీని వల్ల అత్యధికంగా పాలమూరు జిల్లాకు నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. "పాలమూరుకు కేటాయించిన 90 టీఎంసీల్లో 45 మైనర్ ఇరిగేషన్, 45 డైవర్షన్ లో వచ్చేవి. పాతవి 811, కొత్తగా బ్రిజేష్ ట్రిబ్యునల్ మిగతా2లో...



## "నన్ను ఆపేటోడు తెలంగాణ గడ్డపై పుట్ట లేదు": కిషన్ రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 07:** "నన్ను ఆపేటోడు తెలంగాణ గడ్డపై పుట్ట లేదు..నేను మీలాగ పది పార్టీలు మారలేదు.." అని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి కౌంటర్ ఇచ్చారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని పొలిమేరలో అడుగు పెట్టనివ్వమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం చేసిన వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రంగా ప్రతిస్పందించారు. ఆదివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి తరహాలో తాను పది పార్టీలు మారలేదని, బిజెపిలో పుట్టానని, చనిపోయేది కూడా బిజెపిలోనేనని అన్నారు. తనను పొలిమేరలో అడుగు పెట్టనీయకుండా అడ్డుకునేటోడు ఈ గడ్డపై ఆపేటోడు పుట్టలేదని ఆయన

మిగతా2లో...

# సంగారెడ్డిలో ఫిక్సింగ్ రాజకీయాలు

- మంత్రి దామోదర్, హరీశ్ రావు, జగ్గారెడ్డి, రఘునందన్ రావు మిలాఖత్
- జహీరాబాద్ బుల్లెట్ ట్రైన్‌పై రఘు నందన్‌రావు మౌనం వీడాలి : టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట కవిత



**తొలి అక్షరం/మెదక్, జూన్ 07:** సంగారెడ్డిలో ఫిక్సింగ్ రాజకీయాలకు పాల్పడుతున్నారని టీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట కవిత ఆరోపించారు. ఆదివారం సంగారెడ్డిలో నిర్వహించిన జెండా పండుగకు ఆ పార్టీ నాయకులు కులబ్‌గూర్ దయాకర్ రెడ్డి, సంఘమిత్ర, శ్రీనివాస్ రెడ్డితో కలిసి కవిత టీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సంగారెడ్డిది ఘనమైన ఉద్యమ చరిత్ర అని, 1930లో జోగిపేట నుంచే భారతదేశ స్వాతంత్ర్య పోరాటం ప్రారంభమైందని అన్నారు. అలాంటి చోట జగ్గారెడ్డి, హరీశ్ రావు, దామోదర్, చింతా ప్రభాకర్, రఘునందన్ రావు ఫిక్సింగ్ రాజకీయాలకి పాల్పడుతున్నారని ఆరోపించారు. చూడడానికి వేరువేరు పార్టీల్లో ఉన్నా అందరూ ఒకటే అని 30 ఏండ్లుగా ఇక్కడ రాజ్యమేలుతున్న రాజకీయ పార్టీలు ఏం చేశాయో చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణ తెచ్చుకున్నదే మిగతా2లో...

# రాష్ట్రాభివృద్ధికి కిషన్‌రెడ్డే అడ్డు

(మొదటి పేజీ తరువాయి)

మూసీ ప్రక్ష?ళన చేయాలని కోరుతున్నారని తెలిపారు. మూసీ బాధితులకు ఇంటికి ఇల్లు, ఉపాధికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిద్దామంటే కేంద్రమంత్రి ఎందుకు ముందుకురావట్లేదని ప్రశ్నించారు. మూసీ రివర్ ఫ్రంట్‌కు అనుమతులు తేవాల్సిన బాధ్యత ఆయనకు లేదా అడిగారు. ఢిల్లీ తర్వాత రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్ మెట్రోరైల్ ఇప్పుడు 9వ స్థానానికి పడిపోయిందనీ, దీన్ని 122 కి.మీ వరకు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపితే దాన్నకి కూడా కిషన్‌రెడ్డే అడ్డుపడుతున్నారని ఆరోపించారు.రీజనల్ రింగ్ రోడ్డు వస్తే 360 కిలో మీటర్లు అభివృద్ధి జరుగుతుందనీ, గడిచిన రెండున్నరేండ్లలో అభివృద్ధి పనుల సహకారం కోసం 50 సార్లు ఢిల్లీకి వెళ్లి, ఐదు సార్లు ప్రధాని మోడీని కలిసినా పనులు ఆగుతున్నాయంటే దానికి కారణం కిషన్‌రేడ్డే కాదా అని ప్రశ్నించారు. మూసీకి నిధులు, మెట్రోకు అనుమతులు, రీజనల్ రింగ్ రోడ్డును నిర్మించాలన్న బాధ్యత ఈ ప్రాంత బీజేపీ నేతలకు లేదా అని అడిగారు. ఈనెల 15లోపు కేంద్రం 75 లక్ష?ల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనకుంటే, అప్పుడు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సంగతి చెప్తామని హెచ్చరించారు. తుమ్మిడి హెట్టికి సైతం ఆయనే అడ్డుపడుతున్నారనీ, మహారాష్ట్ర సీఎంకు పదిసార్లు లేఖలు రాసినా సమాధానం ఎందుకు రావట్లేదో అర్థం చేసుకోవాలన్నారు.బీజేపీలో ఉంటూనే తెరవెనుక నుంచి మరోపార్టీ సహకారాన్ని ఆయన తీసుకుంటున్నారనీ, గతంలో ఇలా చేస్తేనే ప్రజలు ఆయన్ని ఓడించారని గుర్తుచేశారు. అభివృద్ధి పనులకు అనుమతుల కోసం కేంద్రమంత్రుల దగ్గరికి వస్తానన్నా, కిషన్‌రెడ్డి తీసుకెళ్లట్లేదనీ, కుమ్మక్కు రాజకీయాలు చేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్రమంత్రి కలిసి వస్తే ఎల్బీ స్టేడియంలో ఆయనకు గండపెండేరం తొడుగుతామని చెప్పారు. ఆదివారం మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) పరిధిలోని ఉప్పల్ భగాయత్‌లో రూ.1511 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. పదెకరాల్లో రూ.98 కోట్లతో నిర్మించనున్న 'ఎంఎంసీ' భవన నిర్మాణం, రూ.960 కోట్లతో ఏటీసీ సెంటర్‌లో ప్రత్యామ్నాయ రోడ్ల నిర్మాణం, రూ.416 కోట్లతో టీకేఆర్ కాలేజీ జంక్ష?న్‌లో 6 లైన్ల ఫ్లై ఓవర్ నిర్మాణం, రూ.37.50 కోట్లతో 100 పడకల మల్కాజిగిరి జిల్లా ఆస్పత్రి భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. పరిపాలనా సౌలభ్యం కోసమే 'క్యూర్'ను ఏర్పాటు చేశామని చెప్పారు. నల్లా కనెక్ష?న్ కావాలన్నా, ఇంటి పర్మిషన్ కావాలన్నా.. ఏదైనా అధికారిని కలవాలంటే ట్యాంక్ బండ్ దగ్గరికి పోవాల్సి ఉండేదనీ, అంతదూరం వెళ్లి ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకే పాలనను వికేంద్రీకరించామన్నారు. జోనల్ కమిషనర్‌కు ఉండే పరిధే డీసీపీకి కూడా ఉంటుందనీ, అన్ని శాఖల సమన్వయం కోసమే జీహెచ్‌ఎంసీని మూడుగా విభజించామని వివరించారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో తనకు సరైన సహకారం అందకపోవడంతో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గాన్ని, ముఖ్యంగా ఉప్పల్, మల్కాజిగిరి ప్రాంతాల్లో ఆశించిన మేరకు అభివృద్ధి చేయలేకపోయానని అంగీకరించారు. గతంలో నగరంలో జీపీలు, జెడ్పీ, మున్సిపాల్టీలు, జీహెచ్‌ఎంసీ ఇలా నాలుగు రకాల పరిపాలనా విభాగాలు ఉండటంతో సహకారం సరిగ్గా అందక ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. హైదరాబాద్‌ను అంతర్జాతీయ నగరంగా తయారుచేయడంతోపాటు రాష్ట్రాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయడానికే 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్‌ను తీసుకొచ్చామని చెప్పారు. అవుటర్ రింగ్ రోడ్డు లోపలనే దాదాపు 2100 స్కోయర్ కిలోమీటర్ల ప్రాంతంలో 1 కోటీ 34 లక్ష?ల జనాభా ఉందనీ తెలిపారు. వివిధ జిల్లాలు, రాష్ట్రాలు, దేశాల నుంచి వచ్చి ఇక్కడ నివసిస్తున్న వీరిందరికీ మౌలిక వసతులు కల్పిందానికి, పరిపాలనా సమన్వయం కోసం 'క్యూఆర్'గా నామకరణం చేసి జీహెచ్‌ఎంసీని 3 మున్సిపల్ కార్పొరేషన్లుగా ఏర్పాటు చేసుకున్నామని చెప్పారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో ఉన్న 7 నియోజకవర్గాల్లో కంటోన్మెంట్ కారిడార్ ఎలివేటెడ్ నుంచి శామిర్‌పేట మెట్రో విస్తరణ పనులతో సహా అన్ని పనులూ పూర్తి చేస్తామన్నారు. గండిపేట నుంచి గాంధీ సరోవర్ వరకు మూసీ ఫేజ్1 మొదటి విడతగా పని చేస్తున్నామనీ, ఫేజ్ 2లో నాగోల్ నుంచి గౌరెల్లి వరకు 100 రోజుల్లో మూసీ ప్రక్ష?ళన పనులను ప్రారంభిస్తామని చెప్పారు.

# నేడు ఇండియా జన్‌బంధన్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

చేశాయి. కొన్ని పార్టీలు తమ సొంత కారణాల వల్ల ఈ ప్రత్యేక సమావేశానికి హాజరు కాలేమని తెలిపినట్టు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ తెలిపారు. 'దేశంలో లక్షలాది మంది భారతీయుల ఓటు హక్కును హరించివేస్తున్నారు. ప్రతి రోజు రాజ్యాంగంపై దాడి చేస్తున్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థలతో ప్రతిపక్ష నాయకులపై దాడులు చేయిస్తున్నారు. కోట్లాది మంది ప్రజల జీవనోపాధిని తీవ్రంగా దెబ్బతీస్తున్నారు. ఎడతెరిపి లేకుండా పెరుగుతున్న అలాగే ఆమ్ ఆద్మీ పార్టీ బహిరంగంగానే ఇండియా బ్లాక్‌కి దూరంగా ఉంది. కేరళలో సీపీఐ(ఎం) బీజేపీతో కుమ్మక్కయిందని కాంగ్రెస్ అగ్ర నేతలు చేసిన ఆరోపణలపై సీపీఐ(ఎం) తీవ్ర విమర్శలు చేసింది.ఈ మేరకు సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకి లేఖ కూడా రాశారు. ఆ ఆరోపణలపై వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అటువంటి ఆరోపణలు ప్రతిపక్ష కూటమికి ఆధారమైన సహకార స్ఫూర్తికి విరుద్ధ మని పేర్కొన్నారు. ఆ లేఖను మిగిలిన ఇండియా బ్లాక్ పార్టీల నేతలకు కూడా పంపించారు. అయితే సీపీఐ(ఎం) 'ఇండియా జన్‌బంధన్' సమావేశానికి హాజరు కానుంది. సీపీఐ(ఎం) ప్రతినిధిగా ఆ పార్టీ రాజ్యసభ ఉపనేత జాన్ బ్రిట్టాస్ హాజరుకానున్నారు.

# దార్శనిక దేవాలయాలుగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు

**తొలి అక్షరం/బోనకల్, జూన్ 07:** రాష్ట్రంలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు కేవలం భవనాలు కావని, అవి రేపటి తరాన్ని ఉజ్వలంగా తీర్చిదిద్దే 'దార్శనిక దేవాలయాలు' అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అభివర్ణించారు. విద్యకు ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం పరిధిలోని బోనకల్ మండల పరిధిలోని లక్ష్మీపురంలోని ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదివారం పరిశీలించారు. **నాణ్యతతో.. వేగంగా పూర్తి చేయాలి** నాణ్యతతో వేగంగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ దశలో ఉన్న ఇంటిగ్రేటెడ్ పాఠశాలలోని భవన సముదాయాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కాలినడకన తిరుగుతూ క్షుణ్ణంగా పరిశీలించారు. జూనియర్ హాస్టల్, జూనియర్, సీనియర్ విభాగాలు, అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ నిర్మాణ ప్రగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు వేదికలుగా నిలిచే మెకానికల్, సైన్స్, మ్యాథమెటిక్స్, కంప్యూటర్ ల్యాబ్ భవనాల పనులను ప్రత్యేకంగా పరిశీలించారు. పనుల్లో ఎక్కడా నాణ్యత లోపించకుండా, నిబంధనల ప్రకారం అత్యుత్తమ ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు. పనులను మరింత వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని అధికారులు, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. **ఆలోచనే ఒక పెట్టుబడి!** విద్య కోసం ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయి.. కేవలం వ్యయం కాదు, అది రాబోయే భవిష్యత్ తరాలను శక్తివంతంగా నిర్మించడం కోసం పెట్టే అద్భుతమైన పెట్టుబడి అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ?లక్ష్మీపురం స్కూల్ ఆవరణ అంతా తిరుగుతూ పనుల ప్రగతిని స్వయంగా అంచనా వేసిన డిప్యూటీ సీఎం. సైన్స్, మ్యాథ్స్, కంప్యూటర్, మెకానికల్ ల్యాబ్ భవనాల నిర్మాణ నాణ్యతపై అధికారులకు కీలక సూచనలు.

గడువులోగా పనులు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సదరు కాంట్రాక్టర్ కు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర, టి డబ్ల్యూ ఐ డి సి ఈఈ జనగాం బుగ్గయ్య, డి ఈ నాగేశ్వర చారి, మండల తహసిల్దార్ చల్లూరి సుధాకర్, ఏఈ బోయిన నాగేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కర్నాటి రామకోటేశ్వరరావు, గోవిందాపురం ఎల్, లక్ష్మీపురం సర్పంచులు మందా కరుణ, మర్రి సిలువ, ముష్టికుంట్ల సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

# తెలంగాణ హక్కులు ఏపీకి తాకట్టు

(మొదటి పేజీ తరువాయి)

చెప్పిన 194 కలిపితే 1005 టీఎంసీలు పున:పంపిణీ కింద సంక్రమిస్తాయి. అలాగే మరో45 టీఎంసీల నీటిని తెలంగాణకు ఇచ్చే విషయం ట్రిబ్యునల్ తేల్చబోతున్నది. మొత్తంగా 1050లో కనిష్టంగా 700 టీఎంసీలు రాబోతున్నాయి. ముఖ్యమంత్రి మాత్రం 90 టీఎంసీలకు ఎన్‌ఓసీ ఇవ్వండి అన్ని నీళ్లు విడిచిపెట్టుకుంటం అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల వల్ల నీటి వాటాల్లో తెలంగాణకు అన్యాయం జరగనుంది" అని హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. గోదావరిలో కేటాయించిన 968 టిఎంసీలు, కృష్ణాలో రానున్న 1050 టీఎంసీల నీటికి సంబంధించిన ప్రాజెక్ట్‌ల క్లియరెన్స్ పూర్తయిన తర్వాతనే నదుల అనుసంధానం ప్రక్రియ గురించి మాట్లాడాలన్నారు.గతంలో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశాల్లో తాము కావేరి అనుసంధానానికి అనుకూలమనీ, అయితే ఇచ్చంపల్లి లేదా, సమ్మక్క బ్యారేజీ ద్వారా తరలించాడానికి మాత్రమే ఒప్పుకున్నామని చెప్పారు. ఇంటర్ లింకేజిలో నీటిని తరలించే క్రమంలో స్థానిక రాష్ట్రానికి 50 శాతం వాటా ఉంటుందనీ, దాన్ని తెలంగాణకు ఇవ్వకుండా ఉండేందుకు పోలవరం నుంచి నేరుగా తరలించే కుట్రకు రేవంత్‌రెడ్డి సహకరిస్తున్నారని విమర్శించారు. తెలంగాణలో ఉన్న 8 మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు పోరాడాలని సూచించారు. ఏపీ నీటి దోపిడిపై ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమానికి శ్రీకారం చుడుతామని హెచ్చరించారు.

**301 టీఎంసీల నష్టం...** రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నీటి విధానం వల్ల గోదావరి, కృష్ణాలో మొత్తం 301 టీఎంసీలు నష్ట పోతామని హరీశ్‌రావు అన్నారు. "గోదావరి నీటి వాటా 968 టీంసీలో 828 టీఎంసీలకు టెక్నికల్ అడ్వైజరీ కమిటీ (టీఏసీ) అనుమతించింది. మరో 139 టీఎంసీల అనుమతులు పెండింగ్ లో ఉన్నాయి. ఒక్కసారి పోలవరం-కావేరి లింక్ అయిన తర్వాత గోదావరిపై తెలంగాణ ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులను కేంద్రం అనుమతించదు. కేడబ్ల్యూడీటీ ముందు రెండు రాష్ట్రాలు నీటి వాటాలపై తమ వాదనలు ఇప్పటికే వినిపించాయి. త్వరలో అవార్డు రానున్న సందర్భంలో తెలంగాణ తొందరపడి పాలమూరుకు ఎన్వోసీ ఇస్తే పోలవరానికి ఒప్పు కోవడమంటే కృష్ణాలో 90 టీంసీలపై హక్కులు కోల్పోవాల్సి ఉంటుంది" అని హరీశ్‌రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవగాహన లేకుండా నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. గోదావరి కావేరీ లింక్ ప్రాజెక్టుకు, పాలమూరుకు లింక్ పెట్టడమంటే తెలంగాణ జల హక్కులను కాలరాయడమే అవుతుందన్నారు.

# సంగారెడ్డిలో ఫిక్సింగ్ రాజకీయాలు

(మొదటి పేజీ తరువాయి)

నీళ్లు, నిధులు, నియామకాల కోసం అని, కానీ సింగూరు ప్రాజెక్టు 15 సంవత్సరాలుగా కుంగిపోతోందని తెలిపారు. హైదరాబాద్‌కు నీరు అందించడంతోపాటు 60 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్న ఈ ప్రాజెక్టును పట్టించుకోలేదని ఆరోపించారు. తెలంగాణ మొట్టమొదటి ఇరిగేషన్ శాఖ మంత్రి హరీశ్ రావు ఇక్కడ నుండే ప్రాతినిధ్యం వహిస్తున్నారని, సింగూరును పూర్తిగా పట్టించుకోకపోవడం వల్లే ప్రస్తుతం అది కుంగిపోయి ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. జహీరాబాద్‌కు బుల్లెట్ ట్రైన్ విషయమై రఘునందన్ రావు నోరు మెదపడం లేదన్నారు. ఆందోల్‌లో ఒక మంత్రి బావమరిది 200 ఎకరాల భూమిని కబ్జా చేసినా అడిగే నాథుడే లేదని, పటాన్‌చెరు ఎమ్మెల్యే అసలు ఏ పార్టీలో ఉన్నారో కూడా ప్రజలకు తెలియడం లేదని అన్నారు. మన ప్రాంతాన్ని ప్రేమించే ప్రాంతీయ పార్టీ ద్వారానే అభివృద్ధి సాధ్యమని, టీఆర్‌ఎస్ పార్టీని ప్రజలు తమ 'ఇంటి పార్టీ'గా ఆదరించాలని కోరారు. **'పాంచ జన్యం' పేరిట హామీలు** తెలంగాణలో టీఆర్‌ఎస్ అధికారంలోకి రాగానే పాంచ జన్యం పేరుతో ఉచిత విద్య, వైద్యం అందిస్తామని, వ్యవసాయానికి ప్రాధాన్యతనిస్తూ ప్రత్యేక ఆఫీసర్లను నియమిస్తామని, యువతకు 4 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని కవిత హామీ ఇచ్చారు. ఉపాధి కోసం రూ.2 లక్షల నుంచి రూ.20 కోట్ల వరకు బ్యాంకుతో సంబంధం లేకుండా సహాయం అందిస్తామన్నారు. సామాజిక న్యాయం పాటిస్తామని తెలిపారు. ప్రయివేట్ పాఠశాలల్లో ఫీజుల మోత మోగిపోతుందని తెలిపారు. ఈ హామీలపై నేనిచ్చిన మాట తప్పితే తెల్లాపూర్ శిలాశాసనం వద్ద కట్టేసి రాళ్లతో కొట్టండి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఇన్‌చార్జి బాలయ్య, నాయకులు కరుణాకర్, నితిన్, శ్రీకాంత్, పాల్గొన్నారు.

# 15న మోగనున్న బడిగంట

**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 07:** రాష్ట్రంలోని పాఠశాలల్లో ఈనెల15న బడి గంట మోగనుంది. ఈనెల 12వ తేదీకి బదులు 15న పునః ప్రారంభించనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈమేరకు ఆదివారం విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. వేసవి సెలవుల అనంతరం 12న పాఠశాలలు తిరిగి ప్రారంభం కావాల్సి ఉంది. అయితే, ఈనెల 13న రెండో శనివారం, 14న ఆదివారం కావడంతో వేసవి సెలవులు పొడిగించాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఈనెల 12వ తేదీన సెలవు ఇచ్చినందున.. విద్యా సంవత్సరం నష్టపోకుండా జులై 11న రెండో శనివారం తరగతులు నిర్వహించనున్నట్టు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ పేర్కొన్నారు.

# రేవంత్ రెడ్డికి హిట్లరే స్ఫూర్తి : కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

జరిగిన ఓ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఉటంకిస్తూ కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు."మీ స్ఫూర్తి హిట్లర్! మీ హంతక ఏజెన్సీ పేరు హైడ్రా! మీరు నియంతలను పూజిస్తూ, కూల్చివేతల గురించి గొప్పగా చెప్పుకుంటున్నారు" అని కేటీఆర్ తన పోస్టులో ఘాటుగా విమర్శించారు. "మేం మీ అంత తెలివైన వాళ్లం కాదు రేవంత్! అందుకే మేం అంబేద్కర్ రాజ్యాంగం, గాంధీజీ దార్శనికత, ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని పాలించాం" అని పేర్కొన్నారు.నిన్న బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, హైడ్రా పేరు వెనుక తనకు స్ఫూర్తి హిట్లర్ అని వెల్లడించారు. హిట్లర్ కు హైడ్రా అనే టీమ్ ఉండేదని, హిట్లర్ ప్రత్యర్థుల పనిబట్టడమే ఆ టీమ్ పని అని పేర్కొన్నారు. రేవంత్ చేసిన ఈ వ్యాఖ్యలపై దుమారం రేగుతోంది.

## "నన్ను ఆపేటోడు తెలంగాణ గడ్డపై పుట్ట లేదు": కిషన్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ఆగ్రహంగా అన్నారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడాన్ని ఆయన ప్రస్తావిస్తూ కలలో కూడా రాహుల్ ప్రధాని కాలేరని ఆయన తెలిపారు.

# నిటి ఆయోగ్ సమావేశానికి తమిళనాడు సీఎం

- ఢిల్లీకి రెండోసారి..




**తొలి అక్షరం/చెన్నై, జూన్ 07:** ఢిల్లీలో జరగనున్న నిటి ఆయోగ్ సమావేశంలో పాల్గొననున్నట్టు సంబంధిత వర్గాలు ఆదివారం తెలిపాయి. ప్రధాని మోడీ అధ్యక్షతన జూన్ 11న న్యూఢిల్లీలో నిటి ఆయోగ్ సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు, లెఫ్టినెంట్ గవర్నర్లు హాజరుకానున్నారు. కేంద్రహోంమంత్రి అమిత్ షా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలను విజయ్ కలిసే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి హోదాలో ఢిల్లీలో పర్యటించడం ఇది రెండవసారి. జాతీయ రాజధానిలో తన మొదటి పర్యటనలో విజయ్ ప్రధాని మోడీతో సమావేశమయ్యారు.రాష్ట్రవ్యాప్తంగా జల్ జీవన్ మిషన్ 2.0 (ఉయిర్ నీర్ ఇయక్కం)ను అమలు చేసేందుకు తమిళనాడు ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వంతో ఈ నెల 2వ తేదీన ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకున్న సంగతి తెలిసిందే. తమిళనాడు ముఖ్యమంత్రి, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీ.ఆర్. పాటిల్ సమక్షంలో వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఈ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఈ వర్చువల్ సంతకాల కార్యక్రమంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.తమిళనాడు వ్యాప్తంగా తాగునీటి మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి, గృహాలకు సురక్షితమైన, సరిపడా తాగునీటిని నిరంతరాయంగా అందించడానికి ఈ ఒప్పందం ఒక ముఖ్యమైన ముందడుగని అధికారిక ప్రకటన తెలిపింది.

# ఇది ట్రైలర్ మాత్రమే!.. లేకుంటే ఆందోళనలు ఉధృతం: అభిజీత్ దీప్కే

- వారంలోగా మంత్రి ప్రధాన్ దిగిపోవాల్సిందే



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, జూన్ 07:** కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా, ఇతర డిమాండ్లతో శనివారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద తాము నిర్వహించిన ఆందోళన కేవలం ట్రైలర్ మాత్రమేనని, మంత్రి దిగేపోయే వరకు ఆందోళన కొనసాగుతుందని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే పేర్కొన్నారు. సీజేపీ ఆధ్వర్యంలో తొలిసారిగా జరిగిన నిరసనకు పెద్దయెత్తున తరలి వచ్చిన తల్లిదండ్రులు, వారి పిల్లలు, ఆందోళనకారులు, విద్యార్థులు, నేతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 'నిన్నటి ఆందోళనకు వేలాది మంది హాజరై చరిత్ర సృష్టించారు. ఐక్యంగా ఉంటే బొద్దింకలు ఏమన్నా చేయగలవని జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన ఆందోళన ద్వారా ప్రభుత్వానికి ఒక ట్రైలర్ చూపించాం' అని ఆయన ట్వీట్ చేశారు.

# రోడ్డు ప్రమాదంలో దంపతులు మృతి




**తొలి అక్షరం/అమరావతి, జూన్ 07:** ఏపీలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో దంపతులు మృతి చెందారు. సామర్లకోటకు చెందిన సత్యనారాయణ ( 45 ), అరుణకుమారి ( 40 ) ద్విచక్రవాహనంపై సొంత ఊరుకు వెళ్తుండగా కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం చేబ్రోలు వద్ద లారీ ఢీకొంది. దీంతో ద్విచక్రవాహనంపై ఉన్న దంపతులిద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. సమచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి మృతదేహాలను ఆసుపత్రికి తరలించారు.

# అర్హులైన పేదలకు ఇడ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి: సిపిఎం డిమాండ్

**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 7:** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు. సిపిఎం.రామన్నపేట పట్టణ కమిటీ సమావేశం శనివారం రాత్రి గాదె .నరేందర్ అధ్యక్షతన జరిగినది ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు సిపిఎం పట్టణ కార్యదర్శి మునుకుంట్ల లెనిన్ మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు రేషన్ కార్డులు వృద్ధాప్య వితంతు పెన్షన్లు ఇవ్వాలని గతంలో జరిగిన గ్రామసభల్లో 400 మంది. ఇండ్ల దరఖాస్తులు చేసుకోవడం జరిగింది అర్హులైన పేదలను గుర్తించి ఇండ్లు మంజూరు చేయాలని గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించేందుకు.పద్మశాలి కాలనీ లో.మంచినీటి నూతన .ట్యాంకు ను. నిర్మించాలి.



సాకరికుంట నుండి ప్రభుత్వ ఆసుపత్రి .వరకు వరద కాలువ నిర్మించాలి. 14.వ వార్డు.లో.కోర్టు కాలనీ నుండి పెద్దమోరీ వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించాలి. నేతాజీ క్లబ్ స్థలం అన్య క్రా తం. కాకుండా కాపాడి ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలి. మంచినీటి సమస్య పరిష్కరించేందుకు పట్టణ కేంద్రంలో వాటర్ ప్లాంట్ నిర్మించి ఎన్నికల హామీలు నెరవేర్చాలని ప్రజా ప్రతినిధులను .అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు భావడ్ల పెల్లి బాలరాజు . గాదె నరేందర్ గొరిగే.సోములు. సి.ఐ. టీ.యు .నాయకులు పల్లె సత్యం ఆముదా ఆంజనేయులు.తరిగొప్పుల వెంకటరెడ్డి గంజి అశోక్. కుందూరు వెంకటేశ్ రాసాల రమేష్ అప్పం సంతోష్ కదారి రాములు పాల్గొన్నారు

# విద్య మాత్రమే జీవిత ప్రమాణాలను పెంచుతుంది

**● శ్రీ హిందూ డిగ్రీ కళాశాలలో ఘనంగా 2012- 2015 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ● డాక్టర్ పనకంటి భాస్కరరావు కరస్పాండెంట్ శ్రీ హిందూ డిగ్రీ కళాశాల రామన్నపేట**



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 7:** రామన్నపేట మండలం శ్రీ హిందూ డిగ్రీ కళాశాలలో 2012 2015 విద్యా సంవత్సరానికి చెందిన బీకాం కంప్యూటర్స్ విద్యార్థులు కళాశాల ప్రాంగణంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. వారు చదువుకున్న నాటి జ్ఞాపకాలను నాడు వారి గురువులు వారికి బోధించిన జీవిత ప్రమాణాలను గుర్తుకు చేసుకుంటూ తాము జీవితంలో ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రైవేట్ రంగ సంస్థల్లో వివిధ రకాల సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ కార్యక్రమాల్లో ఉండడానికి గల ప్రధాన కారణం నాడు గురువులు నేర్పిన విద్యా ప్రమాణాలు అని నాటి జ్ఞాపకాలను తమ కుటుంబాలతో కలిసి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉంది అని తెలిపినారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ పనకంటి భాస్కరరావు మాట్లాడుతూ జీవితంలో విద్య గొప్ప జీవిత ప్రమాణాలను నేర్పిస్తుంది అని విద్యార్థులు నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ కళాశాల ప్రాంగణంలో తమ కుటుంబాలతో కలిసి నాటి జ్ఞాపకాలను గుర్తు చేయడం చాలా ఆనందంగా ఉంది అని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ తొలుపునూరిచంద్రశేఖర్ అధ్యాపకులు శ్రీదేవి కే నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# షాద్‌నగర్‌లో నూతన “బాటా“ షోరూమ్ ప్రారంభం-పట్టణ ప్రజలకు నాణ్యమైన పాదరక్షలు

**షాద్‌నగర్‌లో బాటా నూతన షోరూమ్ ప్రారంభం ముఖ్య అతిథిగా స్వామి గౌడ్, ప్రత్యేక ఆఫర్లతో వినియోగదారులకు శుభవార్త**

**ప్రారంభోత్సవంలో తొలి తెలంగాణ శాసన మండలి చైర్మన్ స్వామి గౌడ్**

**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 07:** షాద్‌నగర్ పట్టణం పరిగి రోడ్డు లో ప్రముఖ పాదరక్షల బ్రాండ్ బాటా నూతన షోరూమ్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తొలి తెలంగాణ శాసన మండలి ఛైర్మన్, మాజీ ఎమ్మెల్సీ స్వామి గౌడ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రముఖ బ్రాండ్‌ల షోరూమ్‌లు షాద్‌నగర్‌లో ఏర్పాటవడం పట్టణ అభివృద్ధికి నిదర్శనమని, స్థానిక ప్రజలకు నాణ్యమైన ఉత్పత్తులు అందుబాటులోకి రావడం సంతోషకరమని



అన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు కేశంపేట మండలం కొండారెడ్డి పల్లి ప్రేమ్ కుమార్ గౌడ్, నవీన్ కుమార్, ఉదయ్ గౌడ్, లింగం గౌడ్ తదితరులు పాల్గొని నిర్వాహకులను అభినందించారు. షోరూమ్ యజమాని సదానంద్ మాట్లాడుతూ, అన్ని వయస్సుల వారికి అనువైన నాణ్యమైన పాదరక్షలు, స్కూల్ షూస్, స్పోర్ట్స్ షూస్, ఫార్మల్ మరియు క్యాజువల్ ఫుట్‌వేర్‌ను సరసమైన ధరల్లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ప్రారంభోత్సవం సందర్భంగా వినియోగదారులకు ప్రత్యేక ఆఫర్లు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. స్థానిక వ్యాపార వర్గాలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై నూతన షోరూమ్ ప్రారంభాన్ని స్వాగతించారు.

# అమ్మవారి ఉత్సవాల్లో పాల్గొన్న దైద




**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 7:** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన లిశ్రీ ఉప్పలమ్మ తల్లి పండుగ మహోత్సవం లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మీరు ఎక్కడ ఉద్యోగం చేసిన మంచిపేరు ప్రాఖ్యతలు సంపాదించాలి

**● చిన్న చిల్కమర్రి సర్పంచ్ గడ్డం యాదగిరి**



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 07:** మీరు ఎక్కడ ఉద్యోగం చేసిన మంచి పేరు ప్రాఖ్యతలు సంపాదించాలని,చిన్న చిల్కమర్రి గ్రామభివృద్ధిలో కీలకపాత్ర పోషించారని చిన్న చిల్కమర్రి సర్పంచ్ గడ్డం యాదగిరి అన్నారు.



గ్రామ పరిపాలనలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీల ప్రక్రియలో భాగంగా చిన్న చిల్కమర్రి గ్రామ కార్యదర్శి జగదీశ్ ను మరో ప్రాంతానికి బదిలీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గడ్డం యాదగిరి ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ పథకాలు చేరవేయడంలో గ్రామ కార్యదర్శి విశేష కృషి చేశారని వివరించారు. కొత్తగా విధులు నిర్వహించే ప్రాంతంలో కూడా సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ అనేది తప్పనిసరిగా జరుగుతుందని వివరించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యదర్శి జగదీష్ మాట్లాడుతూ నన్ను గ్రామస్థులు ఎంతగానో ఆదరించారని, నేను ఎక్కడికి వెళ్లినా ఈ గ్రామాన్ని మర్చిపోలేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లె శ్రీనివాస్ రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు వలిగి కృష్ణ, ఉప సర్పంచ్ రవీందర్ రెడ్డి, వార్డు సభ్యులు కావాలి సత్యమ్మ, మంగమ్మ, మల్లేష్,సాయినాథ్ గౌడ్, లావణ్య,వాణి శ్రీ,పల్లె నర్సింహ రెడ్డి,గ్రామస్థులు కొత్త శేఖర్, తెలుగు యాదయ్య,అంగన్వాడీ టీచర్ హేమలత తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద ఎల్కిచర్ల ఇందిరమ్మ ఇంటి స్లాబ్ పనులకు శ్రీకారం




**● పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ● చౌదరి గూడ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్**



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 07:** షాద్‌నగర్ నియోజకవర్గంలోని జిల్లేడ్–చౌదర్‌గూడ మండలం పెద్ద ఎల్కిచర్ల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మాణంలో ఉన్న ఇంటి స్లాబ్ పనులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ ప్రారంభించారు. లబ్ధిదారులు ఎర్ర మనోజ్, యాదయ్యలకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి స్లాబ్ వేడుకలో కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నాయకత్వంలో ప్రజా పాలనలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, గూడెం, తండాలోని పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పేదల సొంతింటి కలను సాకారం చేసే లక్ష్యంతో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు చేయని విధంగా పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ముందడుగు వేసిందని, ఇండ్ల మంజూరులో ఎలాంటి వివక్ష లేకుండా కులం, మతం, పార్టీతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వానికి, గత పాలకుల విధానాలకు ఉన్న తేడా పేదలకు ఇళ్లు అందించడంలో స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకట నర్సింహారెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు వెంకట్ రాములు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కుమార్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్, సర్పంచ్ శివ, బంధయ్య సర్పంచ్‌తో పాటు భూమగల్ల ఆదిత్య, నర్సింలు, యాదయ్య, యాదగిరి, శ్రీశైలం, రాములు, నరేష్, రమేష్, సుమన్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు

**● దేవతలారా.. దీవించండి.. ● ఈరోజు కళ్యాణకాంతులతో**



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 07:** పరిణయ ప్రస్థానం వైపు అడుగుపెట్టిన రోజు ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి జీవితాన మమతల వెన్నెలలు నిండుగా నిండిన రోజు కోటి ఆశలతో కొత్త జీవితాన్ని ప్రారంభించిన రోజు, కన్నుల వెలుగై వెలిగిన రోజు, వేవేల ఆనందాలు మీ ఇంట విరిసిన రోజు, మీ జంట మురిసిన రోజు, మీ కుటుంబం పరవశించిన రోజు,మీ జీవితంలో స్వాతి నక్షత్రం వెలిసిన రోజు,ఈ రోజు వివాహ వార్షికోత్సవం జరుపుకుంటున్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి దంపతులకు హార్దిక శుభాకాంక్షలు. దేవతలారా దీవించండి మీ ఆశీస్సులు అందించండి మీ ప్రతి ఆశీస్సు వారికి శతాయుష్షును ప్రసాదించాలి మీ ఇంట నిత్య వెలుగులు ప్రకాశించాలి. మీ దాంపత్య జీవితం నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యలు కలగాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను.

# ఫరూక్‌నగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్‌కు వెల్‌జర్ల సర్పంచ్ ఆర్ బాబు నాయక్ కాంగ్రెస్ నేతల ఘన సన్మానం

**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 07:** ఫరూక్‌నగర్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడు గా ఎన్నికైన రాయికల్ శ్రీనివాస్‌ను వెల్ జర్ల గ్రామ సర్పంచ్ ఆర్ బాబు నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ఘనంగా సన్మానించారు. పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషిని అభినందిస్తూ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా రాయికల్ శ్రీనివాస్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకి మంచి పేరు తీసుకురావడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా సర్పంచులు కృషి చేయాలని కోరారు. గ్రామాల అభివృద్ధిలో ప్రజాప్రతినిధుల పాత్ర కీలకమని, ప్రజల సమస్యల పరిష్కారానికి అందరూ సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యుడు వెంకట్ రాంరెడ్డి,



మాజీ ఎంపీపీ ఇద్రిస్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్,ఫరూక్‌నగర్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు, చించోడ్ సర్పంచ్ ర్యాకల శ్రీనివాస్ ,వెల్జర్ల గ్రామ నేతలు గణేష్ గౌడ్,జాంగారి రవి ,కెవి ఎం, రమేష్, శ్రీనివాస్ యాదవ్, మహేష్ యాదవ్, వినయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి వైద్య శిబిరాలు దోహదం

### కోహినూర్‌లో ఉచిత వైద్య శిబిరం, మెడికల్ స్క్రీనింగ్‌కు విశేష స్పందన

**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 07:** సమాజ ఆరోగ్య పరిరక్షణకు వైద్య అవగాహన, ముందస్తు ఆరోగ్య పరీక్షలు అత్యంత అవసరమని దుంప్ర కుమారస్వామి పేర్కొన్నారు. సిమ్స్ హాస్పిటల్, బ్లిస్‌బర్గ్ ఫ్యూచర్ ఆఫ్ హోప్ ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఆరో రియాల్టీ కోహినూర్‌లో 12 వైద్య విభాగాలకు చెందిన నిపుణులచే ఉచిత వైద్య శిబిరం, మెడికల్ స్క్రీనింగ్, రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. ఆరో కోహినూర్ ఫ్లాట్ ఓనర్స్ మెయింటెనెన్స్ మ్యూచువల్లి ఎయిడెడ్ కో–ఆపరేటివ్ సొసైటీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సహకారంతో క్లబ్‌హౌస్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కోహినూర్ కమ్యూనిటీ నుంచి విశేష స్పందన లభించింది. సుమారు వెయ్యికి పైగా కుటుంబాలకు చెందిన సభ్యులు ఆరోగ్య పరీక్షలు చేయించుకుని వైద్య నిపుణుల సూచనలు పొందారు. ఈ కార్యక్రమంలో మాజీ ఐఏఎస్ అధికారి, మాజీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ మిశ్రా, ప్రముఖ సామాజికవేత్త, జాతీయ నాయకుడు దుంప్ర కుమారస్వామి, కోహినూర్ ఫ్లాట్ ఓనర్స్ సొసైటీ డైరెక్టర్లు నరసింహ, మస్తాన్ రెడ్డి, కిషోర్, కరుమూరి, మిశ్రా, అరుణ్ రెడ్డి, వర్మ సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్





మిశ్రా మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు కేవలం వైద్య శిబిరాలు మాత్రమే కావు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి వేసే బలమైన అడుగులు. ఒక సమాజ అభివృద్ధికి ఆరోగ్యం పునాది. అందుకే మన పెద్దలు 'ఆరోగ్యమే మహాభాగ్యం' అన్నారు. మనం ఆరోగ్యంగా ఉన్నప్పుడే సంపద, హోదా, విజయాలు, కుటుంబ సంతోషం విలువైనవిగా ఉంటాయి" అని పేర్కొన్నారు. దుంప్ర కుమారస్వామి మాట్లాడుతూ, వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స పొందడం కంటే ముందుగానే గుర్తించి నివారించడమే ఉత్తమ వైద్యమని అన్నారు. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం, మెడికల్ స్క్రీనింగ్ నిర్వహించుకోవడం, వ్యాయామం, యోగా, ధ్యానం వంటి అలవాట్లను పెంపొందించుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని సూచించారు. నేటి డిజిటల్ యుగంలో అధిక ఒత్తిడి, ఫాస్ట్‌ఫుడ్ అలవాట్లు, శారీరక శ్రమ తగ్గిపోవడం వంటి కారణాలతో మధుమేహం, రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు వేగంగా పెరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కోట్లాది మంది ప్రజలు జీవనశైలి సంబంధిత వ్యాధులతో బాధపడుతుండగా, వారిలో చాలామందికి తమకు వ్యాధి ఉన్న విషయమే తెలియకపోవడం మరింత ఆందోళనకరమని పేర్కొన్నారు. బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సభ్యులు మాట్లాడుతూ, ఒక వ్యక్తి అనారోగ్యానికి గురైతే మొత్తం కుటుంబం ఆర్థికంగా, మానసికంగా ప్రభావితమవుతుందని తెలిపారు. కుటుంబాన్ని నడిపించే తల్లి ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని, వృద్ధులు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, యువత ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఆరోగ్యం వ్యక్తిగత అంశం మాత్రమే కాదని, అది కుటుంబం, కమ్యూనిటీ, సమాజం కలిసి మోసే బాధ్యత అని పేర్కొన్నారు. ఆరోగ్యంపై ఖర్చు చేయడం వ్యయం కాదని, అది భవిష్యత్తుపై పెట్టుబడి అని అన్నారు. ఆరోగ్యవంతమైన కుటుంబాలే ఆరోగ్యవంతమైన సమాజానికి పునాదిగా నిలుస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో కోహినూర్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సభ్యులతో పాటు కమ్యూనిటీ ప్రతినిధులు, నివాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కూచిపూడి కళకు పట్టం కట్టిన రాగ్ని కళానిలయం

### 41 రోజుల శిక్షణకు ముగింపు.. వైభవంగా వార్షికోత్సవ వేడుకలు

### రాగ్ని కూచిపూడి కళానిలయం తొలి వార్షికోత్సవం

**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్07:** రాగ్ని కూచిపూడి కళానిలయం తొలి వార్షికోత్సవ వేడుకలు, రెండవ వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం ఆదివారం పట్టణంలోని ఠాగూర్ స్కూల్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. రాగ్ని కూచిపూడి కళానిలయం ఆధ్వర్యంలో శివ మారుతి గీతా అయ్యప్ప కళ్యాణమండపంలో నిర్వహించిన 41 రోజుల వేసవి శిక్షణ శిబిరంలో 50 మంది విద్యార్థినులకు కూచిపూడి నృత్యంలో శిక్షణ అందించారు. ఈ కార్యక్రమానికి హరీశ్ శర్మ వ్యాఖ్యాతగా వ్యవహరించగా, రవిశర్మ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ అగ్గనూరి బసవేశ్వర్, ఠాగూర్ స్కూల్ చైర్మన్ రాజేంద్ర ప్రసాద్, విశ్వహిందూ పరిషత్ నాయకులు బండారు రమేష్, ప్రముఖ సామాజికవేత్త, కార్మిక నాయకుడు పినపాక ప్రభాకర్, రిటైర్డ్ తహసీల్దార్ రామారావు, ప్రముఖ న్యాయవాది చెంది మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. శిబిరంలో శిక్షణ పొందిన





విద్యార్థినులకు అతిథులు మెమెంటోలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడిన అతిథులు ప్రాచీన భారతీయ నృత్య కళ అయిన కూచిపూడిని భావితరాలకు అందించేందుకు కృషి చేస్తున్న నృత్య గురువు రాగ్నిని ప్రత్యేకంగా అభినందించారు. వందలాది మంది విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ అందిస్తూ కళా సంప్రదాయాన్ని పరిరక్షిస్తున్నారని కొనియాడారు. ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు. అలాగే రాగ్ని తల్లిదండ్రులు, ప్రముఖ జ్యోతిష్యులు మరియు పురోహితులు రవిశర్మ దంపతులను, నృత్య గురువు రాగ్నిని అతిథులు సన్మానించారు. అనంతరం నిర్వాహకులు మాధురి– రవిశర్మ దంపతులు ముఖ్య అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నృత్య గురువు రాగ్ని మాట్లాడుతూ శివ మారుతి కళ్యాణ మండపంలో వారానికి మూడు రోజుల పాటు కూచిపూడి నృత్య శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు, కళాభిమానులు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినుల తల్లిదండ్రులు, పట్టణ ప్రముఖులు, కళాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జూన్ 10లోగా ఓటరు జాబితా అనామలీస్‌లను పూర్తిగా పరిష్కరించాలి

### - ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణపై క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి

### - అనామలీస్ ల సవరణకు బీఎల్‌ఓలు ఇంటింటి పరిశీలన తప్పనిసరి

### - రఘునాథపాలెం మండలం కోటపాడు గ్రామంలో, ఖమ్మం నగరంలో ఎస్.ఐ.ఆర్ కార్యక్రమం ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**తొలి అక్షరం/ఖమ్మం జూన్ 7 :** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్.ఐ.ఆర్) మ్యాపింగ్ లో అనామలీస్ ల సవరణకు బీఎల్‌వోలు క్షేత్రస్థాయిలో ఇంటింటి పరిశీలన తప్పనిసరి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ స్పష్టం చేశారు. ఆదివారం ఖమ్మం నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. రఘునాథ పాలెం మండలంలోని కోటపాడు గ్రామంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్) మ్యాపింగ్ ప్రక్రియను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆనతరం అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి కలెక్టర్ ఖమ్మం నగరంలో రెండవ డివిజన్ పాండురంగాపురంలో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక



సమగ్ర సవరణ కార్యక్రమం ద్వారా ప్రతి ఓటరు వివరాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలిస్తూ, మ్యాపింగ్ ప్రక్రియ మరింత వేగవంతంగా చేయాలని అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ.. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియలో బీఎల్‌ఓల పని తీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, లక్ష్యాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో 2002 ఎస్ఐఆర్ ఓటరు జాబితాలో



నమోదైన ఓటర్లు, వారి వారసులు, కుటుంబ సభ్యులను ప్రస్తుత ఓటరు జాబితాతో మ్యాపింగ్ చేయడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియలో గుర్తించిన అనామలీస్ లను వెంటనే సరిచేయాల్సిన అవసరం ఉందన్నారు. జూన్ 10లోగా ఓటరు జాబితా అనామలీస్ లను పూర్తిగా పరిష్కరించాలని, ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణపై క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు అవగహన కల్పిస్తూ సరైన వారి తండ్రి, తల్లి, నాన్నమ్మ, తాతయ్య ఓటర్ల కార్డులతో మ్యాపింగ్ చేయాలని సూచించారు. అనామలీస్ ల సవరణకు బీఎల్ఓలు ఇంటింటి పరిశీలన తప్పనిసరి చేయాలని, సూపర్వైజర్, అధికారులు పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ ప్రక్రియను జూన్ 25 నుంచి జులై 24 వరకు నిర్వహి స్తామని, డబుల్ ఓట్లు, మరణించిన ఓటర్ల వివరాలను ధృవీకరించి, తొలగింపు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. బదిలీ ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాలను సక్రమంగా పరిశీలించి, రికార్డులను నవీకరించాలని తెలిపారు. ఖమ్మం అర్బన్ తహసీల్దార్ జయచందర్, రఘునాథపాలెం తహసీల్దారు శ్వేత, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అనామలీల పరిష్కారంలో జాప్యం వద్దు

- బీఎల్‌వోలకు సబ్‌కలెక్టర్ ఆదేశాలు
- బిఎల్వోలు సమన్వయంతో పని చేయాలి
- నేడు ప్రజావాణి కార్యక్రమం రద్దు: సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్





**తొలి అక్షరం/కల్లూరు, జూన్ 7 :** బి ఎల్ వోలు సమన్వయంతో పని చేయాలని సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ అన్నారు. కల్లూరు డివిజన్ పరిధిలోని కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, వేంసూరు మండలాల్లో నిర్వహించిన బూత్ లెవల్ అధికారుల శిక్షణ కార్యక్రమాన్ని సబ్‌కలెక్టర్ అజయ్ యాదవ్ సందర్శించి సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రత్యేక తీవ్ర సవరణ కార్యక్రమం అమలుపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికల జాబితాల పరిశుభ్రత, పారదర్శకత మరియు నాణ్యతను కాపాడేందుకు బీఎల్‌వోలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న జీరో అనామలీస్ జాబితాను అత్యవసరంగా పరిశీలించి, ఎటువంటి ఆలస్యం లేకుండా పూర్తి స్థాయిలో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి కేసును క్షుణ్ణంగా పరిశీలించి, వంద శాతం ఖచ్చితత్వంతో వివరాలను ధృవీకరించాలని సూచించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్ణీత గడువులోపు అన్ని అనామలీలను క్లియర్ చేయాలని స్పష్టం చేశారు. ఓటరు జాబితాల తయారీ ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో బీఎల్‌వోల పాత్ర అత్యంత కీలకమని పేర్కొంటూ, అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సబ్‌కలెక్టర్ కోరారు. **నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు** నేడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించవలసిన ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయబడినదని సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తెలియజేశారు. ప్రస్తుతం ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అన్ని శాఖల అధికారులు గ్రామ సభల్లో పాల్గొంటున్నందున నిర్వహించవలసిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని సబ్ కలెక్టర్ కోరారు.

# రోస్టర్ విధానాన్ని సవరించండి

- ఉద్యోగ నియామకాల్లో బీసీలకు అన్యాయం
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం



**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 07:** ఉద్యోగ నియామకాల్లో బీసీలకు అన్యాయం చేసేలా లోపభూయిష్టంగా ఉన్న రోస్టర్ విధానాన్ని సరి చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు రోస్టర్ విధానం ద్వారా ఉద్యోగ నియామకాల్లో బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని వివరిస్తూ ఆదివారం ఆయన సీఎం రేవంత్ రెడ్డికి లేఖ వ్రాశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం కొత్త ఉద్యోగ నియామకాల కోసం ప్రవేశ పెట్టిన కొత్త రోస్టర్ విధానం అశాస్త్రీయంగా ఉందని ఆయన లేఖలో పేర్కొన్నారు. బీసీలకు అన్యాయం జరిగేలా రోస్టర్ రూపొందించారనీ, డైరెక్ట్ రిక్రూట్మెంట్ పోస్టులు భర్తీ చేసేటప్పుడు మొదటి 10 పోస్టులలో బీసీలకు అన్యాయం జరుగుతుందన్నారు. రిజర్వేషన్ల విధానంలో బీసీలకు 29శాతం, ఎస్సీలకు 15శాతం, ఎస్టీలకు 6శాతం, మహిళలకు 33 శాతం సమాంతర రిజర్వేషన్లు కేటాయించారనీ, గ్రూప్ 2 పోస్టులతో డైరెక్ట్ రిక్రూట్మెంట్ కోటా జోనల్ విధానంలో, జిల్లా కేటగిరీలో కేటాయించి నిర్ణయించినప్పుడు తక్కువ పోస్టులు ఉంటాయనీ, అలాంటప్పుడు ప్రస్తుతం రోస్టర్ విధానంలో తక్కువ పోస్టులు వస్తాయని చెప్పారు. రోస్టర్ విధానంలో తక్కువ పోస్టులు ఉన్నప్పుడు బడుగులకు అన్యాయం జరుగుతుందన్నారు. అందువల్ల రోస్టర్ విధానాన్ని శాస్త్రీయంగా మార్పులు చేయాలని, ఇందుకోసం ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించాలని ఆయన కోరారు. రోస్టర్ సవరణ తరువాతనే కొత్త నియామకాలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ప్రీ-ప్రైమరీ పాఠశాలలకు ఆయాలు, ఇన్‌స్ట్రక్టర్ల నియామకం

### - ఈ నెల 8, 9 తేదీల్లో దరఖాస్తుల స్వీకరణ



**తొలి అక్షరం/కల్లూరు, జూన్ 7 :** కల్లూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రీ-ప్రైమరీ విద్యను ప్రారంభించనున్న నేపథ్య ంలో ఆయాలు, ఇన్‌స్ట్రక్టర్ల నియామ కానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి పత్తిపాటి నివేదిత తెలిపారు. మండల పరిధిలోని ఎంపీపీఎస్ కల్లూరు, ఎంపీయూపీఎస్ అంబేద్కర్ నగర్, ఎంపీపీఎస్ నారాయణపురం, ఎంపీయూపీఎస్ మర్లపాడు, ఎంపీపీఎస్ చిన్న కోరుకొండి, ఎంపీపీఎస్ కొత్త బోడిమల్లి పాఠశాలల్లో ఈ నియామకాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు స్థానికులై ఉండాలని, కనీసం 7వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. ఇన్‌స్ట్రక్టర్ పోస్టులకు కనీస విద్యార్హత ఇంటర్మీడియట్ ఉత్తీర్ణతగా నిర్ణయించినట్లు వెల్లడించారు. స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని చెప్పారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 8, 9 తేదీల్లో మండల విద్యా కేంద్రంలో తమ దరఖాస్తులను సమర్పించవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి పత్తిపాటి నివేదిత కోరారు.

# గుణకనపల్లెకు కృష్ణాజలాలు రావడం సంతోషకరం: కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి



**తొలి అక్షరం/లింగాల జూన్ 07:-** గునకనపల్లి గ్రామానికి కృష్ణాజలాలు రావడం సంతోషకరమని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. చెరువు కట్ట వద్ద ఏర్పాటుచేసిన 5బోరు బావులకు కృష్ణా జలాలతో నీటి రీఛార్జి కార్యక్రమంలో కడప ఎంపీ అవినాష్ రెడ్డి ఆదివారం ఉదయం పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవినాష్ రెడ్డి మాట్లాడుతూ దేశ చరిత్రలోనే ఇటువంటి బృహత్తర కార్యక్రమం ఎక్కడ జరగలేదన్నారు. ఎక్కడైనా చెరువులలో నీరు నింపి సమీప ప్రాంతాల భూగర్భ జలాలు పెరిగే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా వేసవికాలం వస్తే గుణకనపల్లి గ్రామంలో సాగు, త్రాగు నీటి సమస్యతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతుండేవారన్నారు. ఈవిషయం తన దృష్టికి వచ్చినప్పుడు ఈ గ్రామాకి భవిష్యత్తులో నీటి ఎద్దడి కలగకుండా ఉండేందుకు తన వంతు సహకారంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో లింగాల కుడికాలు నుంచి గుణకనపల్లి చెరువుకు ఎత్తిపోతల పథకం ద్వారా నీరు నింపి నట్లయితే గ్రామములో ఎప్పటికీ నీటి సమస్య ఉండదని, ఈఆలోచనతోనే సుమారు 5 కోట్ల రూపాయలు వెచ్చించి లింగాల కుడికాలువపై గుణకనపల్లి ఎత్తిపోతల పథకం చేపట్టామన్నారు. ఆ సమయంలో చెరువు లో ఉన్న సాగు భూములు రైతులు ఇవ్వకపోవడంతో పనులు నిలిచిపోయాయన్నారు. ప్రస్తుతం గ్రామస్తులు ఈ ప్రాంతంలో భూమి లోపల భాగంలో సొరంగాలు ఉంటాయనే ఆలోచనతో తనవద్ధకు వచ్చినపుడు నా వంతు సహకారంగా ఐదు బోర్లు, అసంపూర్తిగా ఉన్న పైపులైన్ల కోసం 15 లక్షల రూపాయలు సొంత ఖర్చుతో పనులు చేపించామన్నారు. ప్రస్తుతం ఎత్తిపోతల పథకం నుంచి కృష్ణాజిల్లాలను బోర్లలోకి వదలడం వల్ల భూగర్భ జలాలు వేగంగా పెరుగుతాయని గ్రామ రైతులు తనకు చెప్పడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఇలా బోర్లు వేసి అందులోకి నీటిని పంపించి భూగర్భ జలాలు పెంపొందించడం దేశంలో ఎక్కడా జరగలేదన్నారు. కార్యక్రమంలో శిలాఫలకాన్ని కూడా ఎంపీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైకాపా నాయకులు శేఖర్ రెడ్డి, మునేశ్వర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి తో పాటు మండల పరిధిలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

**- చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.**




**తొలి అక్షరం/కర్నూలు జూన్ 07:-** కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో ఆదివారం రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

# భగవద్గీత పఠనంతో పిల్లల్లో సంస్కార విలువలు పెంపొందిస్తున్న ఆలయ నిర్వాహకులు



**తొలి అక్షరం/సిద్ధవటం, జూన్ 07:-** మండలంలోని మాధవరం-1 గ్రామంలో ఉన్న శ్రీ భద్రావతి భావనారాయణ సమేత సీతారాముల ఆలయంలో ప్రతి ఆదివారం పిల్లలకు ఉచితంగా భగవద్గీత పారాయణం, శ్లోక పఠనం బోధిస్తూ భారతీయ సంస్కృతి, సనాతన ధర్మ విలువలను పరిచయం చేస్తున్నారు. గత ఏడాదికిపైగా కొనసాగుతున్న ఈ కార్యక్రమంలో ప్రస్తుతం దాదాపు 30 మంది చిన్నారులు భగవద్గీత శ్లోకాలను స్పష్టంగా, శ్రావ్యంగా పఠిస్తున్నారని నిర్వాహకుడు బోగా కుమార్ తెలిపారు. చిన్న వయస్సు నుంచే పిల్లల్లో హిందూ సంప్రదాయాలు, నైతిక విలువలపై అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఆదివారం తమ సమయాన్ని వెచ్చించి పిల్లలకు శిక్షణ అందిస్తున్న శాంతి, రూపా ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. కార్యక్రమానికి ప్రోత్సాహం అందిస్తున్న సిద్ధవటం ఏఎస్ఐ సుబ్బరామచంద్ర, బాబూరావు, అలాగే పిల్లల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

# జై శ్రీమన్నారాయణ పెరవలిశ్రీ రంగనాథస్వామి



**తొలి అక్షరం/పత్తికొండ జూన్ 07:-** ఎదరమండపం లో ప్రతిష్ట అయిన 41 రోజు మండలం సందర్భంగా ఈ నెల 10న అనగా బుధవారం రోజున శ్రీ రంగనాథ స్వామి దేవస్థానం ప్రాతక్కాల పూజ అనంతరం ఉత్సవమూర్తులైన శ్రీదేవి భూదేవి సమేత రంగనాథ స్వామి వారిని పల్లకిలో కొలువుదీర్చుకొని బ్యాంకు దగ్గర ఉన్న ఎదురుమంటపంలో శ్రీదేవి భూదేవి సమేత రంగనాథ స్వామి వారి మూలమూర్తులకు పంచామృత అభిషేకము విశేష అలంకరణ అనంతరం మహా నైవేద్యాన్ని అయిన తర్వాత ఉత్సవ మూర్తులైన శ్రీదేవి భూదేవి సమేత రంగనాథ స్వామి ఉత్సవమూర్తులకు కళ్యాణం నిర్వహిస్తారు అనంతరము స్వామివారి కళ్యాణం ముగిసిన తర్వాత అన్నదాన కార్యక్రమం జరుగును సాయం సంధ్య వేళల్లో 5 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత రంగనాథ స్వామి వారిని పల్లకిలో కొలువదించి గ్రామోత్సవాన్ని నిర్వహించుకొని యధా స్థానంలో శ్రీ రంగనాథ స్వామి దేవస్థానానికి చేరుకోవడంతో ఆరోజు కార్యక్రమాలు సంపూర్ణమవుతాయి ఈ పై కార్యక్రమంలో స్వామి వారిని దర్శించుకుని స్వామివారి సేవలో పాల్గొని స్వామి ఆశీస్సులు పొందగలరని మనవి ఇట్లు శ్రీ రంగనాథ స్వామి దేవాలయం పెరవలి మరియు ఈవో వీరయ్య చైర్మన్ పారా రవి పాలకమండలి సభ్యులు ఆలయ అర్చకులు కొమందూరి రంగనాథ ఆచార్యులు మరియు సముద్రాల మధుసూదనా ఆచార్యులు మరియు బాపూరం నరసింహా ఆచార్యులు మరియు ఆలయ సిబ్బంది పెరవలి శ్రీ రంగనాథ స్వామి భక్తాదులు

# జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ: డిఆర్ఓ మల్లికార్జునుడు

**తొలి అక్షరం/కడప జూన్ 07:-** నేడు జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు ప్రజలు వినియోగించుకోవాలని డి ఆర్ ఓ మల్లికార్జునుడు ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారుఅర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా,లేదా తమ ఫిర్యాదులకుసంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని విజ్ఞప్తి చేశారు నేడు సోమవారం కలెక్టరేట్ లోని సభా భవన్ నందు ప్రజాసమస్యలపరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్ లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని,ఈ



కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లాఅధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం లో తమ వివరాలతో పాటు వారి సమస్యలకుసంబంధించి అర్జీలను అంద జేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పునుతీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని,అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు,ఎండార్స్మెంట్ ను వాట్సఅప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలుపిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (PGRS)“ అర్జీల స్వీకరణ కార్య క్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారుడయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమండయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి ఉ.10 గంటల వరకు జరుగుతుందన్నారు.ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారుప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# ఎస్వి జూ పార్క్ నందు సుమారు 2500 వేల మందితో పెద్ద ఎత్తున యోగ కార్యక్రమం నిర్వహణ

**ఉత్సాహంగా యోగ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధికారులు యువత, మహిళలు, విద్యార్థులు**

**ప్రతి ఒక్కరి దైనశీదిన జీవితంలోయోగ ఒక సాధనం కావాలి: జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు**

**తొలి అక్షరం/తిరుపతి జూన్ 07:-** యోగా అనేది ఒక్కరోజు నిర్వహించే కార్యక్రమం కాదు, ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాల్సిన నిత్య సాధనశీ కావాలి అని జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు పిలుపునిచ్చారు. ఆదివారం ఎస్ వి జూపార్క్ నందు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా నిర్వహిస్తున్న యోగాంధ్ర-2026 కార్యక్రమము లో భాగంగా జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు, డి ఆర్ఓ నరసింహులు, హ్యాండ్ క్రాఫ్ట్ ఛైర్మెన్ పసుపులేటి హరిప్రసాద్, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, మాజీ మంత్రి పరసారత్నం, ఏపీ టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ మునిరత్నం, బిజెపి అధికారి ప్రతినిధి జల్లి మధుసూదన్, బిజెపి తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, నోడల్ అధికారులు తదితరులు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. యోగా అనేది ఒక్కరోజు నిర్వహించే కార్యక్రమం కాదు, ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాల్సిన నిత్య సాధనశీ అన్నారు. గౌ. ముఖ్యమంత్రి గారి మార్గదర్శకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా యోగాంధ్ర2026 కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి అని తెలిపారు. జూన్ 7వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు అన్ని సచివాలయాలు, మండలాలు, డివిజన్లు మరియు జిల్లా స్థాయిలలో విస్తృతంగా యోగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాలు, జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ గారి సూచనల మేరకు జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో కూడా ప్రత్యేక యోగా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా జూన్ 7 న ఎస్ వి జూ పార్క్ నందు ఈరోజు యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. జూన్ 12 న చారిత్రాత్మకమైన చంద్రగిరి కోట నందు మరో ప్రత్యేక యోగా ఆంధ్ర కార్యక్రమం ఉంటుందన్నారు. గ్రామ, సచివాలయ, మండల, డివిజన్ మరియు జిల్లా స్థాయిలలో ప్రతిరోజూ యోగా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమాల విజయవంతమైన నిర్వహణ కోసం జిల్లాలో సుమారు 200 మంది మాస్టర్ ట్రైనర్లను సిద్ధం చేయడం జరిగిందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, యోగా గురువులు మరియు ప్రజలందరూ ఈ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని అన్నారు. రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్ర మంతట పండుగ వాతావరణంలో యోగాంధ్ర కార్యక్రమాలు జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. తిరుపతి జిల్లా శ్రీవారి చెంత ఈరోజు యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. మీ అందరి ఆరోగ్యమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం అయి తమ ఆరోగ్యం పైన శ్రద్ధ పెట్టి యోగాను దినచర్యగా తీసుకోవాలని అన్నారు. ఎ పి హ్యాండ్ క్రాఫ్ట్ చైర్మెన్ మాట్లాడుతూ.. ఆరోగ్యానికి మూలస్తంభం యోగ అని ప్రతి ఒక్కరూ తమ దైనందిత జీవితంలో భాగంగా చేసుకోవలసిన అవసరం ఉందన్నారు. అంతర్జాతీయ యోగా డే సందర్భంగా ఈ కార్యక్రమాన్ని జూన్ 7 తేదీ నుంచి 21 ఒకటవ తేదీ వరకు యోగాంధ్ర కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. యోగ శారీరక, మానసిక ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని సమతుల్యం చేస్తూ సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించే సాధనంగా నిలుస్తుందన్నారు. బి జె పి అధికార ప్రతినిధి మాట్లాడుతూ.. యోగ అనేది కేవలం ఒక వ్యాయామం మాత్రమే కాదు, మనిషి శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక వికాసానికి దోహదపడే సమగ్ర జీవన విధానం అన్నారు. భూమిపై నివసించే వారైనా, సముద్రాల్లో ప్రయాణించే వారైనా, ఆకాశంలో విహరించే వారైనా ప్రతి ఒక్కరికీ యోగా అవసరం. రోజుకు కేవలం 30 నుంచి 35 నిమిషాల సమయాన్ని కేటాయించడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితం సాధ్యమవుతుందన్నారు. నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రతి పౌరుడు



ఆరోగ్యంగా, ఆనందంగా, ఉత్సాహంగా జీవించాలన్నారు. నేటి ఆధునిక జీవన విధానంలో ప్రతి ఒక్కరూ మానసిక ఒత్తిళ్లు, పనిభారం మరియు వివిధ సవాళ్లను ఎదుర్కొంటున్నారు అని, అటువంటి పరిస్థితుల్లో యోగా, ధ్యానం మరియు ఇతర ఆరోగ్యకరమైన అలవాట్లు మన శరీరాన్ని, మనస్సును సమతుల్యంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి అని తెలిపారు. మాజీ మంత్రివర్యులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమంతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని కూడా అత్యధిక ప్రాధాన్యతవిస్తూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని సంకల్పంతో రాష్ట్రవ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగ ఒక గొప్ప సాధనంగా నిలుస్తుంది అన్నారు. కార్యక్రమంలో భాగంగా యోగా గురువు చెప్పిన విధంగా ఆసనాలను ఆసక్తిగా వింటూ ప్రజలు, అధికారులు, యువత మహిళలు ఆసనాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ నరసింహులు, తిరుపతి ఆర్ డి ఓ రామ్మోహన్, పర్యాటక శాఖ రీజినల్ డైరెక్టర్ రమణ ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్, తుడా సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా పర్యాటక శాఖ అధికారి జనార్ధన్ రెడ్డి, ప్రజలు, జిల్లా అధికారులు, విద్యార్థులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు డిజిటల్ మహిళా సంఘం వేదిక

**తొలి అక్షరం/తిరుపతి, జూన్ 07:** మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందడంతో పాటు ఆర్థికంగా ఎదిగేందుకు డిజిటల్ మహిళా సంఘం వేదిక కాబోతోందని టిడిపి నగర మహిళా అధ్యక్షురాలు బ్యాంకు శాంతమ్మ తెలిపారు. ఆదివారం తిరుపతిలోని ఒక ప్రైవేటు కల్యాణ మండపంలో డిజిటల్ మహిళా సంఘం ఆధ్వర్యంలో డి ఎం ఎస్ ధన్విత సూపర్ బజార్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి బ్యాంకు శాంతమ్మ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వంలో మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తున్నారని, భవిష్యత్తులో మహిళలు పురుషులకు ఏమాత్రం తీసిపోకుండా అన్ని రంగాలలో ముందుకు వెళుతున్నారన్నారు. ఆర్థికంగా



అభివృద్ధి చెందేందుకు డిజిటల్ మహిళా సంఘం నేతృత్వంలోని డీఎంఎస్ తన్విత బజార్ వేదిక కావడం శుభపరిణామం అని చెప్పారు. డిజిటల్ మహిళా సంఘం వ్యవస్థాపకురాలు డాక్టర్ ఆశ్లేష ఈదల మార్గదర్శకత్వంలో తిరుపతి సంఘం అధ్యక్షురాలు పుష్పాంజలి కొత్తపల్లి, ప్రధాన కార్యదర్శి హేమ ప్రియ చామర్తి, గాయత్రి, ట్రైనింగ్ ఆఫీసర్ పవిత్ర సమన్వయం చేశారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో 30 స్టాల్స్ ను మహిళా పారిశ్రామికవేత్తలు, కోచ్ లు , సైకాలజిస్టులు డిజిటల్ మార్కెటర్లు రియల్ ఎస్టేట్ ఫైనాన్షియల్ రంగాలకు చెందిన మహిళలు పాల్గొని తమ సలహాలు సూచనలను ఇవ్వడంతో పాటు మహిళలు ఆర్థికంగా పారిశ్రామికవేత్తలుగా అభివృద్ధి చెందేందుకు ఇది ఒక పెద్ద వేదిక అని పేర్కొన్నారు. హ్యాండ్ మేడ్ జ్యువెలరీ జ్యూట్ బ్యాగులు ఎంబ్రాయిడరీ ఉత్పత్తులు వస్త్రాలు హస్తకళ వస్తువులు గృహాలంకరణ వస్తువులు ఇంటి తయారీ ఆహార పదార్థాలను ప్రదర్శనలు ఏర్పాటు చేసి ఆసక్తి కలిగిన వారికి విక్రయాలు జరిపారు. ఆసక్తి కలిగిన మహిళలు ఎవరైనా వ్యాపార రంగంతో పాటు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు సందేహాలు, సూచనలు సలహాలు కావాలంటే 7659012246,6305173463 నెంబర్లలో సంప్రదించాలని అధ్యక్ష, కార్యదర్శులు తెలిపారు.

## జ్యుయెలరీ ఫ్యాక్టరీలో విష వాయువులు లీక్
# నలుగురు కార్మికులు దుర్మరణం

**గుజరాత్:** లోని ప్రముఖ ఇండస్ట్రియల్ సిటీ సూరత్ లో ఘోర విషాదం చోటుచేసుకుంది. ఓ జ్యుయెలరీ పరిశ్రమలో విషవాయువులు లీక్ అయ్యి ఒక సూపర్‌వైజర్ సహా నలుగురు కార్మికులు దుర్మరణం పాలయ్యారు. పోలీసుల కథనం ప్రకారం.. అశ్విని కుమార్ రోడ్డులోని జ్యుయెలరీ పరిశ్రమలో జ్యుయెలరీ తయారీ ప్రక్రియలో వెలువడే రసాయన వ్యర్థాలను సేకరించేందుకు ఓ ఈటీపీ సెప్టిక్ ట్యాంక్‌ను ఏర్పాటు చేశారు. ప్రతి 2 నెలలకు ఒకసారి ఈ ట్యాంక్‌ను శుభ్రం చేయాల్సి ఉంటుంది. ఎప్పటిలాగే ఇవాళ ఉదయం ఓ సూపర్‌వైజర్, ముగ్గురు కార్మికులతో కూడిన నలుగురు సభ్యుల బృందం ఆ ట్యాంక్‌ను క్లీన్ చేయడానికి వెళ్లింది. ట్యాంక్ క్లీన్ చేస్తున్న సమయంలో ఓ కార్మికుడు అకస్మాత్తుగా లోపలికి జారిపడిపోయాడు. అతనిని కాపాడే క్రమంలో మిగిలిన ముగ్గురు కూడా ఒకరి వెనుక ఒకరు ట్యాంక్ లోపలికి దిగారు. అయితే ట్యాంక్‌లో అప్పటికే పేరుకుపోయిన రసాయనాల వల్ల తీవ్రమైన విషవాయువులు వెలువడటంతో.. ఊపిరాడక నలుగురు



అక్కడికక్కడే స్పృహతప్పి పడిపోయి ప్రాణాలు విడిచారు.ఆఫుటేజీల పరిశీలించిన అనంతరం.. కార్మికులు సేఫ్టీ మాస్క్‌లు ధరించలేదని స్పష్టమైందని పోలీసులు తెలిపారు. రసాయన వ్యర్థాల వల్ల ఏర్పడిన పాయిజనస్ గ్యాస్ కారణంగానే వారు మరణించినట్లుగా భావిస్తున్నామని అన్నారు. పూర్తి వివరాలు పోస్ట్‌మార్టం నివేదిక వచ్చాకే తెలుస్తాయని పేర్కొన్నారు.

ట్యాంక్ లోపలికి దిగే ముందు సూపర్‌వైజర్ అగ్నిమాపక సిబ్బందికి ఫోన్ చేసినప్పటికీ వారు వచ్చేలోపే వీరు లోపలికి దిగడంతో ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. ట్యాంక్ నుంచి నలుగురి మృతదేహాలను వెలికితీసి ఆసుపత్రికి తరలించారు.

## ప్రజలకు ట్రాఫిక్ సమస్య తలెత్తకూడదని
# మెట్రోల ప్రయాణించిన డీకే శివకుమార్

**కర్ణాటక:** ముఖ్యమంత్రి గా పదవీ బాధ్యతలు స్వీకరిం చిన తర్వాత డీకే శివకుమార్ తొలిసారిగా తన సొంత నియోజకవర్గమైన కనకపుర లో పర్యటించారు. సామాన్య ప్రయాణికులకు ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు , ఇబ్బందులు తలెత్తకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి డీకే శివకుమార్ విధాన సౌధ మెట్రోస్టేషన్ నుంచి కనకపుర మెట్రోస్టేషన్ వరకు మెట్రో రైలులో ప్రయాణించారు.

ప్రజలకు ట్రాఫిక్ సమస్య తలెత్తకూడదని.. మెట్రోల ప్రయాణించిన డీకే శివకుమార్

కర్ణాటక ముఖ్యమంత్రి గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత డీకే శివకుమార్ (ఐఖ తొలిసారిగా తన సొంత నియోజకవర్గమైన కనకపుర లో పర్యటించారు. సామాన్య ప్రయాణికులకు ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు ఇబ్బందులు తలెత్తకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి డీకే శివకుమార్ విధాన సౌధ మెట్రోస్టేషన్ నుంచి కనకపుర మెట్రోస్టేషన్ వరకు మెట్రో రైలులో ప్రయాణించారు

ఏ విధమైన హంగూ ఆర్భాటాలు లేకుండా ఒక సామాన్యుడిలా మెట్రో ఎక్కిన ముఖ్యమంత్రిని



చూసి తోటి ప్రయాణికులు ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ ప్రయాణంలో భాగంగా ఆయన రైల్లోని ప్రయాణికులతో చాలా సాదాసీదాగా, సరదాగా ముచ్చటిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. మెట్రో ప్రయాణం ముగిసిన తర్వాత కనకపుర స్టేషన్ వద్ద దిగి, అక్కడి నుంచి రోడ్డు మార్గంలో ముందుకు సాగారు. వినూత్నంగా ఆలోచించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా మెట్రోను ఎంచుకున్న సీఎం డీకే శివకుమార్‌పై బెంగళూరు ప్రజల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

## లైవ్ మ్యూజిక్ కాన్సర్ట్‌లో విషాదం
# డ్యాన్స్ చేస్తూ యువకుడు మృతి



**ముంబై:** మహానగరం ముంబై వర్లీలోని ప్రసిద్ధ 'ఎన్ఎస్‌సీఐ డోమ్ లో జరిగిన ఓ లైవ్ మ్యూజిక్ కాన్సర్ట్ ఊహించని విషాదంతో ముగిసింది. వేలాది మంది సంగీతాభిమానుల కోలాహలం మధ్య ఓ 28 ఏళ్ల యువకుడు అకస్మాత్తుగా తీవ్ర అస్వస్థతకు గురై ప్రాణాలు కోల్పోయాడు. మృతుడిని ముంబైలోని మాహిమ్ ప్రాంతానికి చెందిన 28 వృషభ్ మహేంద్ర గాంగుర్డే గా పోలీసులు గుర్తించారు. తన స్నేహితులతో కలిసి ఈ కాన్సర్ట్‌కు హాజరైన వృషభ్.. డ్యాన్స్ చేస్తూ ఒక్కసారిగా కిందపడిపోయాడు. ప్రాథమిక సమాచారం ప్రకారం.. విపరీతమైన రద్దీ కారణంగా వృషభ్‌తోపాటు అతనితో ఉన్న ఒక యువతి కూడా తీవ్ర అసౌకర్యానికి లోనయ్యారు. స్పృహతప్పిన వృషభ్‌ను వెంటనే సమీప ఆస్పత్రికి తరలించినప్పటికీ, అతడు అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు. ఆ యువతి ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతోందని, ఆమె పరిస్థితి స్థిరంగా ఉందని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై తార్దేవ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. వృషభ్ ఆరోగ్య పరిస్థితి విషమించడానికి ముందు అతను మద్యం సేవించి ఉండవచ్చని ప్రాథమిక నివేదికలు సూచిస్తున్నప్పటికీ, ఏదైనా ఇతర పదార్థాల ప్రభావం ఉందా అనే కోణంలోనూ పోలీసులు విచారిస్తున్నారు.పోస్ట్‌మార్టం నివేదిక ఇతర వైద్య నివేదికలు వచ్చిన తర్వాతే యువకుని మరణానికి గల ఖచ్చితమైన కారణం తెలుస్తుందని అధికారులు తెలిపారు. ఈ దారుణ ఘటన ముంబైలో భారీ స్థాయిలో జరిగే కాన్సర్ట్‌ల భద్రతా ఏర్పాట్లపై చర్చకు తెరలేపింది. ఎన్ఎస్‌సీఐ క్లబ్ సభ్యుడు ఒకరు మాట్లాడుతూ.. అంత భారీ సంఖ్యలో జనం వచ్చినప్పుడు తీసుకోవాల్సిన కనీస జాగ్రత్తలు తీసుకోలేదని, ఆరోపించారు.

## ఇండియా బ్లాక్ సమావేశానికి మమతా బెనర్జీ
# టీఎంసీకి కీలకంగా మారనున్న సమావేశం

**పశ్చిమ బెంగాల్ :** పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత మమతా బెనర్జీ మళ్లీ రాజకీయంగా పుంజుకోవడానికి ప్రయత్నిస్తున్నా రు. దీనిలో భాగంగా చాలా కాలం తర్వాత ఇండియా బ్లాక్ సమావేశానికి మమత హాజరుకానున్నారు. ఇందుకోసం మమత ఢిల్లీకి బయల్దేరారు. సోమవారం ఈ సమావేశం జరగనుంది. ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ ఈ సమావేశానికి నేతృత్వం వహించనుంది.పతిపక్షాల కూటమిగా ఉన్న ఇండియా బ్లాక్ ప్రస్తుతం భవిష్యత్ రాజకీయాలపై దృష్టిపెట్టింది. అనేక రాష్ట్రాల్లో ప్రతిపక్షాలు వరుసగా ఓటమి చవిచూస్తున్నాయి. బీజేపీ చేతిలో పరాజయం పాలవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ సమావేశం కీలకం కానుంది. సమావేశానికి 23 పార్టీలు హాజరవుతాయని కాంగ్రెస్ వెల్లడించింది. టీఎంసీ ఘోర ఓటమి తర్వాత ఆ పార్టీకి ఈ మీటింగ్ కీలకం కానుంది. అక్కడ బీజేపీ భారీ విజయం సాధించింది. ఇది రాజకీయంగా భారీ చర్చకు దారితీసింది. ఇటీవల ముగిసిన ఎన్నికల తర్వాత ఇండియా బ్లాక్ సమావేశం జరగడం ఆసక్తికరంగా మారింది. బీజేపీ రాజకీయంగా ఎదగడం



ఆయా పార్టీలకు ఇబ్బందిగా మారింది.ఇండియా కూటమిలో విబేదాల తర్వాత ఇంతకాలానికి అన్ని ఎక్కువ పార్టీలు ఏకమవుతున్నాయి. ఇండియా బ్లాక్ తన లక్ష్యాల్ని మళ్లీ నిలబెట్టుకోవాలని నిర్ణయించింది. ఇండియా బ్లాక్‌కు నాయకత్వం, సమన్వయం, రాబోయే ఎన్నికల్లో కలిసి పని చేయడంపై కీలక నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. అయితే, ఈ మీటింగ్‌కు డీఎంకే హాజరు కావడం లేదు. ఇంతకాలం డీఎంకే.. ఇండియా కూటమిలో కీలకంగా ఉంది. అయితే, కాంగ్రెస్ పార్టీ తమిళనాడులు డీఎంకేను కాదని టీవీకేకు మద్దతు ఇవ్వడంతో ఆ పార్టీ కాంగ్రెస్‌పై వ్యతిరేకతతో ఉంది. అందుకే, ఈ కూటమికి డీఎంకే దూరంగా ఉండనుంది.

## ఇరాన్ యుద్ధం కారణంగా గల్ఫ్ దేశాలకు భారీ నష్టం
# సాయమందించనున్న అమెరికా ప్లాన్స్ ఇవే



**అమెరికా,:** అమెరికా, ఇజ్రాయెల్ కలిపి ఇరాన్‌పై దాడి చేస్తే.. ఇరాన్.. గల్ఫ్ దేశాలపై విరుచుకుపడింది. దీంతో యూఏఈ, కువైట్ వంటి గల్ఫ్ దేశాలు భారీగా నష్టపోయాయి. అమెరికాకు ఇవి మిత్రదేశాలు. నిజానికి ఈ యుద్ధంలో గల్ఫ్ దేశాలకు నేరుగా సంబంధం లేదు. అమెరికా, ఇజ్రాయెల్ లక్ష్యాలకు అనుగుణంగా ఈ యుద్ధం జరుగుతోంది. అమెరికాకు సైనికపరంగా ఆశ్రయం ఇవ్వడమే గల్ఫ్ దేశాలకు శాపంగా మారింది. భారీగా నష్టపోయాయి. విమానాశ్రయాలు, చమురు ఉత్పత్తి కేంద్రాలు వంటివి నాశనమయ్యాయి. ఈ నేపథ్యంలో అమెరికా.. తన మిత్ర దేశాలకు తన వల్ల కలిగిన నష్టాన్ని పూడ్చేందుకు సిద్ధమైంది. ఈ మేరకు అమెరికా ట్రెజర్ డిపార్ట్‌మెంట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో కూడా ఇరాన్ ఆస్తుల్ని వినియోగించాలని నిర్ణయించింది. దీనిలో భాగంగా యూఎస్ ట్రెజరీ డిపార్ట్‌మెంట్ సెక్రెటరీ స్కాట్ బెస్సెంట్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. మిడిల్ ఈస్ట్ యుద్ధం కారణంగా ఆయా దేశాలకు కలిగిన నష్టంపై నివేదిక ఇవ్వాలని అధికారులు ఆదేశించారు.

ఇరాన్ చమురు ట్యాంకర్లు, ఇరాన్ నుంచి సీజ్ చేసిన ఆస్తుల్ని వినియో గించి గల్ఫ్ దేశాలకు సాయం అందిస్తాయా అనేది చూడాలి.ఇరాన్‌కు చెందిన సీజ్ చేసిన బ్యాంక్ అకౌం ట్లోని డబ్బుల్ని, ఇతర ఆస్తుల్ని వాడుకుని గల్ఫ దేశాలకు నిధులు సమకూర్చాలని అమెరికా భావిస్తోంది. ఈ విషయంలో త్వరలోనే స్పష్టత రానుంది.

మరోవైపు బహ్రెయిన్, కువైట్‌లపై ఇరాన్ దాడి చేస్తోం ది. ప్రతిగా అమెరికా కూడా ఇరాన్‌పై దాడి చేస్తోంది. బాలిస్టిక్ మిస్సైల్స్‌తో దాడి చేస్తోం ది. ఒకవైపు కాల్పుల విరమణ ఒప్పందం ఉన్నా ఇరు దేశాలు దాడి చేసుకుంటున్నాయి.

మరోవైపు ఇరు దేశాల మధ్య శాంతి చర్చలు కొనసాగుతున్నాయి. త్వరలోనే చర్చలు ముగించాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భావిస్తున్నారు.

## భారత్‌లో జననాల రేటు తగ్గుదలపై ఎలాన్ మస్క్
# పోస్ట్ సోషల్ మీడియాలో చర్చ




**భారత్:** ప్రపంచ కుబేరుడు, స్పేస్‌ఎక్స్ సీఈవో ఎలాన్ మస్క్ భారత్‌కు సంబంధించి చేసిన ఓ సోషల్ మీడియా పోస్ట్ చర్చనీయాంశం అయ్యింది. భారత్ లో జననాల రేటు గణనీయంగా తగ్గుతోందని, ఇది జనాభా స్థిరత్వానికి అవసరమైన ప్రతిస్థాపన స్థాయి కంటే కిందకు పడిపోయిందని ఆయన పేర్కొన్నారు. ఈ అంశంపై మీడియా సంస్థ 'ఏఎఫ్ పోస్ట్' షేర్ చేసిన డేటాను ప్రస్తావిస్తూ మస్క్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. భారత్‌లో జననాల రేటు ప్రతిస్థాపన స్థాయి కంటే తగ్గిందని, ముఖ్యంగా బాగా చదువుకున్న వారిలో ఈ రేటు చాలా ఏళ్ల క్రితమే పడిపోయిందని తన పోస్టులో పేర్కొన్నారు.

భారతదేశ చరిత్రలో తొలిసారిగా మొత్తం సంతానోత్పత్తి రేటు ప్రతి మహిళకు 2.1 పిల్లలు అనే ప్రతిస్థాపన స్థాయి కంటే కిందకు పడిపోయిందని 'ఏఎఫ్ పోస్ట్' నివేదిక వెల్లడించింది. గత దశాబ్ద కాలంలోనే ఈ రేటు 2.3 నుంచి 1.9కి క్షీణించిందని తెలిపింది. ఢిల్లీలో అయితే ఈ రేటు 1.2 కి పడిపోయిందని, ఇది ఫిన్‌లాండ్ కంటే కూడా తక్కువని నివేదిక పేర్కొన్నది. ఐక్యరాజ్యసమితి పాపులేషన్ ఫండ్ విడుదల చేసిన 'స్టేట్ ఆఫ్ వరల్డ్ పాపులేషన్ రిపోర్ట్ 2025' కూడా ఇదే విషయాన్ని ధ్రువీకరించింది. భారతదేశంలో సంతానోత్పత్తి రేటు 1.9 గా నమోదైందని, ఇది జనాభా స్థిరత్వానికి అవసరమైన 2.1 కంటే తక్కువ అని స్పష్టం చేసింది.

సంతానోత్పత్తి రేటు ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో ప్రతి తరం మునుపటి తరం కంటే చిన్నదిగా మారి దేశ జనాభా క్రమంగా తగ్గుముఖం పట్టే అవకాశం ఉంటుందని నివేదిక విశ్లేషించింది. అయితే జననాల రేటు తగ్గుతున్నప్పటికీ 146 కోట్లకు పైగా జనాభాతో భారత్ ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా కొనసాగుతోంది. 2023లో చైనాను అధిగమించి భారత్ ఈ స్థానానికి చేరుకుంది. విద్య, పట్టణీకరణ పెరగడం, మహిళలు ఉద్యోగాల్లో చేరడం, మారుతున్న కుటుంబ ప్రాధాన్యతలు వంటివి జననాల రేటు తగ్గడానికి ప్రధాన కారణాలని నిపుణులు విశ్లేషిస్తున్నారు. మరోవైపు దేశంలో ఇప్పటికీ సామాజిక, ఆర్థిక అసమానతలు, ప్రసూతి మరణాలు, లింగ వివక్ష వంటి సవాళ్లు ఉన్నాయని యూఎన్ఎఫ్‌పీఏ నివేదిక తెలిపింది.

# అమెరికాలో మళ్లీ కాల్పులు
# 12 మందికి తీవ్ర గాయాలు



**అమెరికా:** అమెరికా లో మరోసారి కాల్పుల కలకలం చెలరేగింది. ఒహియో రాష్ట్రం లోని టోలెడో నగరంలో శనివారం సాయంత్రం జరిగిన 'ఓల్డ్ వెస్ట్ ఎండ్ ఫెస్టివల్ లో దుండగులు జరిపిన కాల్పుల్లో కనీసం 12 మంది తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఇద్దరి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘోర ప్రమాదంలో ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణనష్టం జరగనప్పటికీ, పండుగ వాతావరణంలో ఒక్కసారిగా బుల్లెట్ల వర్షం కురవడంతో జనం ప్రాణాలు అరచేత బట్టుకుని పరుగులు తీశారు. చారిత్రాత్మక నగరమైన టోలెడోలో 53వ వార్షిక ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయిలైవ్ మ్యూజిక్, ఫ్యామిలీ ఈవెంట్లతో కుటుంబా లన్నీ పండుగను ఆస్వాదిస్తున్న తరుణంలో అమెరికా కాలమాన ప్రకారం.. సాయంత్రం 5:37 గంటల ప్రాంతంలో డెలావేర్, గ్లెన్‌వుడ్ అవెన్యూల సమీపంలో ఒక్కసారిగా కాల్పుల శబ్దాలు వినిపించాయి. ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు ఒకరిపై ఒకరు పరస్పరం కాల్పులు జరుపుకోగా అక్కడ గుమిగూడిన సామాన్య ప్రజలు ఈ క్రాస్‌ఫైరింగ్‌లో చిక్కుకున్నట్లు పోలీసులు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. సమాచారం అందుకున్న వెంటనే టోలెడో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను రక్షించారు.గాయపడిన వారిలో 14 ఏళ్ల మైనర్ల నుంచి 61 ఏళ్ల వృద్ధుల వరకు ఉన్నారని డిప్యూటీ పోలీస్ చీఫ్ జో హెఫెర్నన్ తెలిపారు. ఘటనా స్థలంలోనే ప్రథమ చికిత్స అందించి, బాధితులను వెంటనే స్థానిక ఆస్పత్రులకు తరలించారు. ఈ హింసాత్మక ఘటన తర్వాత ఉత్సవానికి సంబంధించిన మిగిలిన అన్ని కార్యక్రమాలను రద్దు చేస్తున్నట్లు స్థానిక యంత్రాంగం ప్రకటిం చింది. కాల్పులకు తెగబడిన నిందితులెవరూ ఇప్పటివరకు పోలీసులకు చిక్కలేదు. వారు ఘటనా స్థలం నుంచి పరారైనట్లు అధికారులు నిర్ధారించారు. పోలీసులు సంఘటనా స్థలంలోని సీసీటీవీ ఫుటేజీలను, ప్రత్యక్ష సాక్షుల ప్రకటనలను పరిశీలిస్తున్నారు. పండుగకు వచ్చిన వారు తమ మొబైల్స్‌లో తీసిన ఫోటోలు లేదా వీడియోలను దర్యాప్తు కోసం అందించాలని పోలీసులు కోరారు. ఈ ఘోర కాల్పుల ఘటనను ఒహియో గవర్నర్ మైక్ డివైన్ తీవ్రంగా ఖండించారు.

# బిగ్ బాస్ తెలుగు 10కి రంగం సిద్ధం నాగార్జున పవర్‌ఫుల్ ప్రోమో వైరల్




తెలుగు బుల్లితెర ప్రేక్షకులను ఎన్నో ఏళ్లుగా అలరిస్తున్న అత్యంత ప్రజాదరణ పొందిన రియాలిటీ షో 'బిగ్ బాస్ తెలుగు' మరో సరికొత్త మైలురాయిని చేరుకోబోతోంది. విజయవంతంగా తొమ్మిది సీజన్లు పూర్తి చేసుకున్న ఈ షో ఇప్పుడు పదో సీజన్‌తో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల ముగిసిన సీజన్-9లో కామన్ మ్యాన్ కళ్యాణ్ పడాల విజేతగా నిలిచి ప్రత్యేక గుర్తింపు పొందిన సంగతి తెలిసిందే. తాజాగా స్టార్ మా విడుదల చేసిన 'బిగ్ బాస్ తెలుగు 10' అధికారిక ప్రోమో సోషల్ మీడియాలో భారీ స్పందన తెచ్చుకుంటోంది. ఎప్పటిలాగే కింగ్ నాగార్జున తన స్టైలిష్ లుక్, ఎనర్జీతో ప్రోమోకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈసారి ప్రోమోను మరింత గ్రాండ్‌గా, భావోద్వేగాలకు దగ్గరగా రూపొందించారు.తెలుగు వార్తలుప్రోమోలో నాగార్జున మాట్లాడుతూ.. "బిగ్ బాస్ అంటే ఎన్నో యుద్ధాలు గెలిచిన రాజ్యం మాత్రమే కాదు.. లక్షలాది హృదయాలను గెలుచుకున్న మహా సామ్రాజ్యం" అంటూ షో ప్రస్థానాన్ని గుర్తు చేశారు. ఈ సామ్రాజ్యాన్ని నడిపేది తాను కాదని, బిగ్ బాస్‌ను ప్రేమించే ప్రేక్షకులేనని చెప్పడం అభిమానులను ఆకట్టుకుంది. ఈసారి ప్రోమోలో సమాజంలోని వివిధ వర్గాల ప్రజలను చూపించారు. సెలూన్ షాపుల నుంచి ఐటీ కార్యాలయాల వరకు, కుటుంబ సభ్యుల నుంచి యువత వరకు అందరూ బిగ్ బాస్ కోసం ఎలా ఎదురుచూస్తారో చూపిస్తూ షో ప్రజల్లో ఎంతటి ఆదరణ సంపాదించుకుందో ప్రతిబింబించారు. ఎమోషన్స్, టాస్కులు, గొడవలు, స్నేహాలు, వినోదం కలగలిసిన ఈ షో మరో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించబోతుందనే సంకేతాలను ఇచ్చారు.ప్రోమోలో వినిపించిన "నాగ్ సార్‌కి మేము కల్ట్ ఫ్యాన్స్" అనే బ్యాక్‌గ్రౌండ్ సాంగ్ కూడా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. సోషల్ మీడియాలో ఇప్పటికే ఈ ప్రోమోకు లక్షలాది వ్యూస్ రావడంతో పాటు అభిమానులు తమ అభిప్రాయాలను పంచుకుంటున్నారు. ఇక ప్రోమో చివర్లో నాగార్జున చెప్పిన డైలాగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. "ఈ ప్రస్థానం మరో కొత్త చాప్టర్‌కు సాక్ష్యం కాబోతోంది. ఈసారి మీరు చూడబోయేది బిగ్ బాస్ దశావతారం. ఈసారి ఆటలో సవాల్ కాదు... ఆటే సవాల్!" అంటూ ఆయన చెప్పడంతో షోపై అంచనాలు అమాంతం పెరిగిపోయాయి. ఈ వ్యాఖ్యలను బట్టి చూస్తే, పదో సీజన్‌లో కంటెస్టెంట్ల ఎంపిక, టాస్కులు, గేమ్ ప్లాన్ గత సీజన్ల కంటే మరింత ఉత్కంఠభరితంగా ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. బుల్లితెర ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'బిగ్ బాస్ తెలుగు 10' త్వరలోనే ప్రారంభం కానుండగా, ఈసారి ఎలాంటి సంచలనాలు నమోదవుతాయో చూడాలి.

## హీరోయిన్లను కాదు, వ్యవస్థను నిందించండి.'పెద్ది' వివాదంపై నటి డింపుల్ హయాతి కామెంట్స్



ఇటీవల విడుదలైన రామ్ చరణ్ 'పెద్ది' సినిమాలో జాన్వీ పాత్రపై, అలాగే ఆ చిత్ర బృందంపై సోషల్ మీడియాలో భారీగా ట్రోల్స్ వస్తున్న సంగతి తెలిసిందే. జాన్వీ పాత్రను కేవలం గ్లామర్ కోసమే పరిమితం చేశారంటూ వస్తున్న విమర్శలపై తాజాగా నటి డింపుల్ హయాతి స్పందించారు.డింపుల్ మాట్లాడుతూ.. ఈ రోజుల్లో నటీమణుల పాత్రలను రాస్తున్న విధానంపై, వారికి ఇచ్చిన పాత్రలను చేసినందుకు వారిని మాత్రమే తప్పుబట్టే ధోరణిపై చర్చ జరగడం సంతోషకరమని ఆమె పేర్కొన్నారు. ఇక్కడ నటీమణులను కాకుండా, 'ఇలాంటివే అమ్ముడుపోతాయి' అని భావించే మేకర్స్(నిర్మాతలు, దర్శకులు)ను మరియు ఈ సినిమా వ్యవస్థను నిందించాలని డింపుల్ అభిప్రాయపడ్డారు. మాలాంటి నటీనటులకు లభించే అవకాశాల పరిధిలోనే పని చేస్తూ, పెద్ద సినిమాల్లో నటిస్తూ మరింత మంది ప్రేక్షకులకు చేరువవ్వాలని ఆశపడుతుంటామని వివరించారు. ఒక పాత్ర సరిగ్గా రాయబడకపోతే ఆ బాధ్యత ఆ పాత్రను పోషించిన మహిళది కాదని, అది పూర్తిగా రైటింగ్ మరియు మేకింగ్ ఛాయిస్‌లదే అవుతుందని స్పష్టం చేశారు. దురదృష్టవశాత్తూ తాము చేసే పాత్రల ఆధారంగా ఒక ఇమేజ్ ముద్ర పడిపోతుందని, దీనివల్ల పూర్తి నటనా సామర్థ్యాన్ని నిరూపించుకునే అవకాశం దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాధాన్యతఅంగీకరించాలనిడింపుల్ హయాతి పిలుపునిచ్చారు.

## రాంచరణ్ బాడీగార్డ్ కెవిన్ 'చికిరి చికిరి' హుక్ స్టెప్ చూశారా



గ్లోబల్ స్టార్ యాక్టర్ రాంచరణ్ నటించిన పెద్ది సినిమా బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపిస్తున్న విషయం తెలిసిందే. ఈ మూవీ రిలీజ్ ముందు మేకర్స్ విడుదల చేసిన చికిరి చికిరి సాంగ్ నెట్టింటిని ఏ స్థాయిలో షేర్ చేసిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇప్పటికే ఇండియాతోపాటు వరల్డ్‌వైడ్‌గా ఉన్న మూవీ లవర్స్, రాంచరణ్ అభిమానులు ఈ పాటకు స్టెప్పులేసి అదరహో అనిపించారు. దీనికి సంబంధించిన వీడియోలు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి.తాజాగా ఓ స్పెషల్ పర్సన్ ఇదే పాటకు డ్యాన్స్ చేసిన వీడియో సోషల్ మీడియాలో రౌండప్ చేస్తోంది. ఇంతకీ ఎవరా వ్యక్తి అనుకుంటున్నారా.. రాంచరణ్ పర్సనల్ బాడీగార్డ్ కెవిన్ కుంట. కొన్నాళ్లుగా నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తున్న ఈ సెలబ్రిటీ బాడీగార్డ్ చికిరి చికిరి పాటకు హుక్ స్టెప్ వేశాడు. ఈ వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశాడు. షేర్ చేసిన కొన్ని గంటల్లోనే 21 మిలియన్లకుపైగా వ్యూస్ వచ్చాయంటే కెవిన్ కుంట క్రేజ్ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పుడీ వీడియో నెట్టింటిని షేక్ చేస్తోంది.

## త్రిషకు సీక్రెట్‌గా పెళ్లయిందా నెట్టింట వైరల్‌గా మారిన 'మంగళసూత్రం' ఫొటో



సౌత్ స్టార్ హీరోయిన్ త్రిష కృష్ణన్ పెళ్లిపై సోషల్ మీడియాలో మరోసారి ఒక ఆసక్తికరమైన చర్చ మొదలైంది. ఆమె మెడలోని ఒక లాకెట్ ఇప్పుడు నెట్టింట తీవ్ర దుమారం రేపుతోంది. ఒక ఫొటోలో త్రిష ధరించిన పెండెంట్‌ను నిశితంగా గమనించిన నెటిజన్లు, అది వంద శాతం కేరళ క్రైస్తవ సంప్ర దాయ పద్ధతిలో ఉండే 'మిన్ను' (మంగళసూత్రం) అని వాదిస్తున్నారు.


దీంతో ఇంటర్నెట్‌లో ఒక్కసారిగా ఊహాగానాలు ఊపందుకున్నాయి. అసలు త్రిషకు సీక్రెట్‌గా పెళ్లయిపోయిందా పెళ్లికూతురు ఇక్కడే ఉంది కానీ పెళ్లికొడుకు ఎక్కడ అంటూ అభిమానులు, నెటిజన్లు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. అయితే, ఇది కేవలం ఏదైనా సినిమా షూటింగ్‌కు సంబంధించిన లుక్ అయ్యుండవచ్చని, లేదా సాధారణ జ్యువెలరీ డిజైన్ అయ్యుండవచ్చని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. గతంలో కూడా త్రిష పెళ్లిపై అనేక రూమర్స్ రాగా, ఆమె వాటిని కొట్టిపారేసిన సంగతి తెలిసిందే. ప్రస్తు తానికి ఈ వైరల్ పిక్ నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటూ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. అయితే దీనిపై త్రిష టీమ్ ఇప్పటివరకు స్పందించలేదు

## షూటింగ్‌లో కో-స్టార్ వేధింపులు 'నాకు ముద్దు పెడుతూనే ఉన్నాడంటూ' బాలీవుడ్ నటి ఆవేదన



బాలీవుడ్, మరాఠీ చిత్ర పరిశ్రమలలో గుర్తింపు తెచ్చుకున్న నటి ప్రియా బాపట్ తన కెరీర్ ప్రారంభంలో ఎదుర్కొన్న ఒక చేదు అనుభవాన్ని తాజాగా పంచుకుంది. తన మొదటి సినిమా షూటింగ్ సమయంలో ఒక పాట చిత్రీకరణలో సహ నటుడు తనకు నచ్చకపోయినా పదే పదే ముద్దు పెట్టుకున్నాడని, ఆ సమయంలో తాను తీవ్ర అసౌకర్యానికి గురయ్యానని ఆమె వెల్లడించారు. కథా చర్చల సమయం నుంచే తాను ఆ ముద్దు సీన్ అవసరమా అని దర్శకుడిని ప్రశ్నించానని, అయితే షూటింగ్ స్పాట్‌లో మాత్రం సదరు నటుడు స్క్రిప్ట్‌లో లేని విధంగా, ఇంప్రూవైజేషన్ పేరుతో హద్దులు దాటి ప్రవర్తించాడని ప్రియా బాపట్ పేర్కొన్నారు. ఆ సమయంలో ఏం చేయాలో తోచక, తన గొంతు ఎలా వినిపించాలో తెలియక ఎంతో నిస్సహాయంగా ఉండిపోయానని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఇబ్బందికరమైన వాతావరణం కేవలం షూటింగ్‌తోనే ముగిసిపోలేదని, తామిద్దరూ ఒకే హోటల్‌లో బస చేసినప్పుడు, తాను ఎన్నిసార్లు నిరాకరించినా ఆ నటుడు బ్రేక్‌ఫాస్ట్ లేదా డిన్నర్‌కు రమ్మంటూ పదే పదే వేధించాడని ప్రియ తెలిపారు. ఈ ఘటనతో తీవ్ర ఆందోళనకు గురైన తాను ప్రతిరోజూ రాత్రి తన భర్త ఉమేష్ కామత్‌కు ఫోన్ చేసి ఏడ్చేదాన్నని, దాంతో ఆందోళన చెందిన ఆయన వెంటనే ముంబై నుండి భోపాల్ షూటింగ్ స్పాట్‌కు వచ్చి మూడు రోజుల పాటు తనతోనే ఉన్నారని ఆమె గుర్తు చేసుకున్నారు. 'మున్నాభాయ్ వీదీదీ' చిత్రంతో పాటు 'సిటీ ఆఫ్ డ్రీమ్స్' వెబ్ సిరీస్‌తో మంచి గుర్తింపు తెచ్చుకున్న ప్రియా బాపట్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం చిత్ర పరిశ్రమలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.


## అభిమాని పిల్లల కోసం స్వయంగా చేసిన కుకీస్ పంపిన ఎన్టీఆర్ వైరల్ అవుతున్న చిన్నారుల క్యూట్ వీడియో




మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్ మరోసారి తన అభిమానుల మనసులను గెలుచుకున్నారు. ఇటీవల తొలిసారిగా స్వయంగా కుకీస్ తయారు చేసిన విషయాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకున్న తారక్, ఇప్పుడు ఓ అభిమాని కోరికను నెరవేర్చి అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. కొద్ది రోజుల క్రితం ఎన్టీఆర్ తాను స్వయంగా కుకీస్ తయారు చేసిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఈ పోస్ట్ అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తించగా, సాయి తేజ అనే అభిమాని సరదాగా స్పందిస్తూ, "అన్నా.. మా ఇంట్లో ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. వాళ్ల కోసం రెండు కుకీలు పంపించండి" అని కామెంట్ చేశాడు.అభిమాని కామెంట్‌ను గమనించిన ఎన్టీఆర్ వెంటనే "అడ్రస్ పెట్టు" అంటూ ఫన్నీగా రిప్లై ఇచ్చారు. మొదట ఇది సరదా సమాధానమేనని భావించిన అభిమానులు, తర్వాత జరిగిన సంఘటనతో ఆశ్చర్యపోయారు. తారక్ స్పందనకు ఉప్పొంగిపోయిన సాయి తేజ తన ఇంటి అడ్రస్‌ను పంపించగా, కొద్ది రోజుల్లోనే ఎన్టీఆర్ స్వయంగా తయారు చేసిన కుకీస్‌తో పాటు ఆయన ఆటోగ్రాఫ్ కూడా వారి ఇంటికి చేరాయి.ఈ అనూహ్యమైన కానుక అందుకోవడంతో సాయి తేజ కుటుంబ సభ్యుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ముఖ్యంగా చిన్నారులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం కుకీస్‌ను పిల్లలు తింటున్న వీడియోను సాయి తేజ సోషల్ మీడియాలో షేర్ చేశారు.వీడియోలో పిల్లలను "కుకీస్ ఎలా ఉన్నాయి" అని అడగగా, "చాలా బాగున్నాయి" అంటూ వారు ఆనందంగా సమాధానం ఇచ్చారు.

అంతేకాకుండా "తారక్ మామ అంటే చాలా ఇష్టం" అని ముద్దు ముద్దుగా చెప్పడం నెటిజన్లను ఆకట్టుకుంటోంది.

## రవితేజ 'ఇరుముడి' రిలీజ్ డేట్ ఫిక్స్ తెలుగు, తమిళ ప్రేక్షకుల ముందుకు ఎప్పుడంటే




మాస్ మహారాజా రవితేజ హీరోగా, దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'ఇరుముడి'పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్ గ్లింప్స్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచగా, తాజాగా చిత్ర బృందం అభిమానులకు మరో గుడ్ న్యూస్ చెప్పింది. ఈ సినిమా విడుదల తేదీని అధికారికంగా ప్రకటించింది. చిత్ర యూనిట్ వెల్లడించిన వివరాల ప్రకారం, 'ఇరుముడి' చిత్రం 2026 ఆగస్టు 21న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. తెలుగు, తమిళ భాషల్లో ఒకేసారి విడుదల చేయనున్న ఈ సినిమాను రెండు పరిశ్రమల ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని రూపొందిస్తున్నారు.తెలుగు వార్తలు తెలుగులో 'ఇరుముడి' పేరుతో విడుదల కానున్న ఈ చిత్రం, తమిళంలో 'ఇరుముడి కట్టు' పేరుతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల విడుదలైన గ్లింప్స్‌కు అభిమానుల నుంచి విశేష స్పందన లభించడంతో చిత్రబృందం ఆనందం వ్యక్తం చేసింది. ప్రేక్షకులు చూపించిన ప్రేమ, ఆదరణకు కృతజ్ఞతలు తెలుపుతూ రిలీజ్ డేట్‌ను ప్రకటించింది. ఈ ప్రాజెక్ట్ గురించి గతంలో రవితేజ మాట్లాడిన మాటలు కూడా ఇప్పుడు వైరల్ అవుతున్నా యి. "కొన్ని కథలు జీవితంలో సరైన సమయంలో మనల్ని ఎంచుకుంటాయి. అలాంటి కథే 'ఇరుముడి'. ఈ ప్రయాణంలో భాగం కావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. కొత్త అనుభవం కోసం ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నాను" అని రవితేజ పేర్కొన్నారు.

## 'పెద్ది' సినిమాపై వరుణ్ తేజ్ ప్రశంసల వర్షం చరణ్ అన్నా నీ నటన ఒక మాస్టర్ క్లాస్ అంటూ ట్వీట్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో వచ్చిన 'పెద్ది' చిత్రం బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. ఈ నేపథ్యంలో మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ఈ సినిమాను చూసి సోషల్ మీడియా ద్వారా తన రివ్యూను పంచుకుంటూ చిత్ర యూనిట్‌పై ప్రశంసల వర్షం కురిపించారు.

ప్రతి సినిమా మన మనసుకు హత్తుకోదని, కానీ 'పెద్ది' సినిమా తనను మానసికంగా ఎంతో కదిలించిందని వరుణ్ తేజ్ పేర్కొన్నారు. జీవితం మనపై ఎలాంటి సవాళ్లు విసిరినా, మనం ఎంత ఘోరంగా కిందపడినా, మళ్లీ తిరిగి లేచి నిలబడాలనేదే ఈ సినిమా యొక్క అసలైన అంతరార్థమని, ఆ పాయింట్ తనకు బాగా నచ్చిందని చెప్పారు. దర్శకుడు బుచ్చిబాబు సానా ఎంతో నమ్మకంతో, ప్రతిభతో ఈ కథను తెరకెక్కించారని కొనియాడిన వరుణ్.. సినిమాలో నటించిన ప్రతి ఒక్కరూ తమ ప్రాణం పెట్టి నటించారని అభినందించారు.

ముఖ్యంగా సీనియర్ నటులు జగపతిబాబు, కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ (శివన్న) నటన అద్భుతంగా ఉందన్నారు. ఇక తన అన్న రామ్ చరణ్ నటన గురించి చెబుతూ.. "చరణ్ అన్నా, నీ నటన చూశాక నాకు మాటలు రావడం లేదు. 'పెద్ది' పాత్రలోకి నువ్వు పరకాయ ప్రవేశం చేసిన విధానం, ఆ పాత్రను సజీవంగా మార్చి ప్రేక్షకులను అందులో లీనమయ్యేలా చేయడం నిజంగా ఒక మాస్టర్ క్లాస్. నటుడిగా నన్ను మరోసారి ఎంతగానో ఇన్‌స్పైర్ చేశావు, థాంక్యూ" అంటూ వరుణ్ తేజ్ ఎమోషనల్ అయ్యారు. ప్రస్తుతం వరుణ్ చేసిన ఈ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## సేఫ్టీ బెల్ట్ లేకుండా 80 కిలోల బరువు 40 రోజులు నరకం చూశానన్న రకుల్ ప్రీత్ సింగ్



ప్రముఖ సినీ నటి రకుల్ ప్రీత్ సింగ్ తాను గతంలో ఎదుర్కొన్న ఒక తీవ్రమైన ఆరోగ్య సమస్య గురించి తాజాగా వెల్లడించింది. జిమ్‌లో సరైన జాగ్రత్తలు తీసుకోకుండా వర్కవుట్ చేయడం వల్లే తాను పెద్ద ప్రమాదంలో పడ్డానని ఆమె తెలిపారు. ఇటీవల నేహా ధూపియా, అంగద్ బేడీలు నిర్వహిస్తున్న 'డబుల్ డేట్' టాక్ షోలో తన భర్త జాకీ భగ్నానీతో కలిసి పాల్గొన్న రకుల్, ఆనాటి చేదు జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. జిమ్‌లో శిక్షణ పొందుతున్న సమయంలో ఎలాంటి సేఫ్టీ బెల్ట్ ధరించకుండా 80 కిలోల డెడ్‌లిఫ్ట్‌ను ఎత్తడానికి ప్రయత్నించానని, ఆ చిన్న పొరపాటు వల్ల తనకు తీవ్రమైన స్లిప్ డిస్క్ సమస్య వచ్చిందని చెప్పారు. ఆ గాయం కారణంగా తాను ఏకంగా 40 రోజుల పాటు మంచానికే పరిమితం కావాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.ట్రైనర్‌లు ఏం చెప్పినా సరే, డెడ్‌లిఫ్ట్ చేయడం అనేది అత్యంత ప్రమాదకరమైన వ్యాయామమని, అది కేవలం ఒక ఇగో లిఫ్ట్ మాత్రమేనని రకుల్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఆ ప్రమాదం వల్ల కనీసం కదలలేని స్థితికి చేరుకున్నానని, నరాల సంబంధిత సమస్యలు కూడా తలెత్తాయని వివరించారు. ఎప్పుడూ ఎంతో చురుకుగా ఉండే తాను, కనీసం రోజువారీ పనుల కోసం కూడా ఇతరులపై ఆధారపడాల్సి రావడం తీవ్ర మానసిక వేదనకు గురిచేసిందని పేర్కొన్నారు. ఈ గాయం తనను శారీరకంగానే కాకుండా మానసికంగానూ ఎంతో కృంగదీసిందని రకుల్ కన్నీరు పెట్టారు. అయితే, ఆ క్లిష్ట పరిస్థితుల్లో తన భర్త జాకీ భగ్నానీ తనకు కొండంత అండగా నిలిచి ఎంతో ధైర్యాన్ని అందించారని ఆమె కొనియాడారు. 2024 ఫిబ్రవరిలో గోవా వేదికగా వివాహం చేసుకున్న ఈ జంట, తమ వైవాహిక బంధానికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను కూడా ఈ షోలో పంచు కున్నారు

## వడ్డే నవీన్ సినిమాలో నటించిన సుమ 26 ఏళ్ల నాటి జ్ఞాపకాలను గుర్తు చేసిన ఇంటర్వ్యూ



ఒకప్పుడు ప్రేమకథలు, కుటుంబ కథా చిత్రాలు, యాక్షన్ సినిమాలతో తెలుగు ప్రేక్షకులను అలరించిన హీరో వడ్డే నవీన్ చాలా కాలంగా సినీ పరిశ్రమకు దూరంగా ఉన్నారు.

దాదాపు 12 ఏళ్ల విరామం తర్వాత ఆయన మళ్లీ వెండితెరపై కనిపించేందుకు సిద్ధమయ్యారు. 'ట్రాన్స్‌ఫర్ త్రిమూర్తులు' చిత్రంతో రీ-ఎంట్రీ ఇస్తున్న వడ్డే నవీన్ ప్రస్తుతం సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నారు. జూన్ 19న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.ఈ నేపథ్యంలో పలు మీడియా ఇంటర్వ్యూలలో పాల్గొంటున్న వడ్డే నవీన్, తన సినీ ప్రయాణానికి సంబంధించిన ఎన్నో ఆసక్తికర విషయాలను అభిమానులతో పంచుకుం టున్నారు.

తాజాగా ప్రముఖ యాంకర్ సుమ నిర్వహించిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన, తన కెరీర్‌లోని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.తెలుగు వార్తలుఇంటర్వ్యూలో సుమ మాట్లాడుతూ, తాను కూడా ఒకప్పుడు వడ్డే నవీన్ సినిమాలో నటించిన విషయాన్ని గుర్తు చేశారు. నేను మీ సినిమా లో నటించాను. 'చాలా బాగుంది' సినిమా షూటింగ్ 1999లో జరిగింది. అందులో పెళ్లి చూపుల సీన్‌లో నేను కనిపిస్తాను. అప్పటికి నేను గర్భవతిని కూడా. ఆ సినిమాకు ఈవీవీ సత్యనారాయణ గారు దర్శకత్వం వహించా రు. సినిమా 2001లో విడుదలై పెద్ద విజయాన్ని సాధించింది అని చెప్పారు. సుమ చెప్పిన విషయాలను వడ్డే నవీన్ కూడా గుర్తు చేసుకుంటూ, ఆ రోజులను స్మరించుకు న్నారు. చాలా ఏళ్ల తర్వాత ఆ సంఘటనలను గుర్తు చేసుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు.శ్రీకాంత్, వడ్డే నవీన్ హీరోలుగా తెరకెక్కిన 'చాలా బాగుంది' చిత్రం ఆ కాలంలో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకు ంది. 1999లో షూటింగ్ పూర్తి అయినప్ప టికీ, కొన్ని కారణాల వల్ల సినిమా విడుదల ఆలస్యమై 2001లో ప్రేక్షకుల ముందుకు వచ్చింది.

ప్రముఖ దర్శకుడు ఈవీవీ సత్యనారా యణ తెరకెక్కించిన ఈ చిత్రం విడుదలైన తర్వాత మంచి విజయాన్ని అందుకుంది. కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకునే కథ, వినోదభరితమైన సన్నివేశాలు, హీరోల నటన సిని మాకు ప్రధాన బలాలుగా నిలిచాయి.

ఈ సిని మాలో యాంకర్ సుమ చిన్న పాత్రలో కనిపిం చారు. కథ మొదట్లో వడ్డే నవీన్‌కు పెళ్లి చూపులు జరిగే సన్నివేశంలో పెళ్లికూతురి పాత్రలో ఆమె నటించారు.

ఆ సన్నివేశం అప్పట్లో పెద్దగా గుర్తింపు పొందకపోయినా, ఇప్పుడు సుమ స్వయంగా ఆ విషయాన్ని గుర్తు చేయడంతో అభిమానులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.